విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 15 అక్టోబరు 2024 8 పేజీలు

'పల్లె పండుగ'లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-కంకిపాడు, ఉయ్యూరు: ప్రజలతో... ప్రజలచే... ప్రజల కోసం చేస్తున్న గొప్ప అభివృద్ధి పండుగ అని రూ.4,500 కోట్లతో 30 వేల పనులను సంక్రాంతి నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళిక రచించామని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. కంకిపాడులో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా తొలిగా పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పవన్ ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ మంత్రి ఎవరో కూడా తెలియని దౌర్భాగ్యం నెలకొందని, నిధుల మళ్లింపు ఎలా, ఎక్కడికి చేశారన్నది బ్రహ్మ పదార్థం అయిపోయిందని, అందుకే గత ప్రభుత్వంను పక్కన పెట్టారని మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు పరిపాలన సుదీర్ఘ అనుభవం రాష్ట్రానికి వరమని, ఆయనే నాకు స్ఫూర్తి అని, పీఎం మోదీ దిశానిర్దేశం, కేంద్ర సాయంతో రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముందడుగు వేయడమే కాకుండా సంక్రాంతి నాటికి పనులు పూర్తయ్యేలా రూపొందించామని పవన్ ప్రసంగించారు. రాజకీయాల్లో ప్రజల మన్ననలు పొందడం, వారి కోసం పాలకులతో పోరాడటం సులభమే కావొచ్చు. పరిపాలన చేతికొచ్చాక ప్రజల అభిమానం చూరగొనడం, వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని జాగ్రత్తగా ముందుకు నడిపించడంలోనే అసలైన నాయకత్వం దాగుంటుంది. గ్రామగ్రామాన నేటి నుంచి వారం రోజులుపాటు సాగే పల్లె పండుగ కార్యక్రమం ఇంత నిండుగా జరుగుతుంటే మదిలో ఆనందంగా ఉందన్నారు. ఎన్నికల ముందు కూటమి జట్టుగా ముందుకు వెళితేనే రాష్ట్రాభివృద్ధి పరుగులు తీస్తుందని నేను నమ్మి తీసుకున్న నిర్ణయం సరైందే అనిపిస్తోందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విజ్ఞప్తితో కంకిపాడు - రొయ్యూరు రోడ్డును నవీకరణ చేయాలని కోరారు. వెంటనే దానిపై తగు చర్యలు తీసుకొని రోడ్డు వేసేలా ముందుకు వెళ్లాలని అధికారులను పవన్ ఆదేశించారు. అలాగే కలెక్టర్ డీకే బాలాజీ సూచనతో ఎదురుమొండి - గొల్లమంద పరిధిలోని లంక గ్రామాల్లో అనుసంధాన రహదారులు కావాలని ప్రతిపాదించారు. వీటిని కూడా పూర్తి చేసేలా ఆదేశాలు ఇస్తున్నానని -మిగతా 2 లో ...

కొరవడిన పారిశుద్ధ్యం...

వీధుల్లో దుర్గంధం

విశాలాంధ్ర-రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలలో పారిశుద్ధ్య పరిస్థితి అధ్వానంగా ఉంది. వీధుల్లో ఎక్కడిక్కడ చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. మురుగు కాలువలు సరిగా శుభ్రం చేయడం లేదు. కాలవ నుంచి తొలగించిన వ్యర్థాలు పక్కనే రహదారులపై వదిలేస్తున్నారు. పంచాయతీ అధికారి పర్యవేక్షణ లేకపోవడం దీనికి కారణం. రోజూ స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా ఇంటింటికి తిరిగి చెత్త సేకరించడంతో పాటు వీధుల్లోని చెత్తను కూడా ఎత్తేయాలి. స్వచ్ఛ ఆటోలు మరమ్మత్తులు గురై మూలకు చేరుకోవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితి అధ్వానంగా ఉండి పందులు, దోమలు బెడద పెరుగుతోందని ప్రజలు వాపోతున్నారు. రెంటచింతల బస్టాండ్ సమీప రెండు పవిత్ర దేవాలయాల నడుమ ఉన్న రహదారి ఇరువైపులా చాలాకాలంగా చెత్తాచెదారంతో పేరుకుపోయింది. సమీప ఇళ్లలోని వారు చెత్తను రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో వేస్తున్నారు. కొన్నాళ్లుగా సిబ్బంది దాన్ని తొలగించలేదు. పందులు, కుక్కలు ఆ చెత్త కుప్పలను ఆహారం కోసం చెల్లా చెదురు చేస్తున్నాయి. వర్షాభావంతో చెత్త కుళ్ళి దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు దుర్వాసన గాఢతకు జంకుతూ రహదారిన వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై అనేకసార్లు అధికారులు దృష్టికి తెచ్చినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. ఇక అనేక వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉంది. మురుగు కాలువలు శుభ్రం -మిగతా 2 లో ...

తగ్గుతున్న పత్తి దిగుబడి

తాడికొండ మండలంలో ఈ ఏడాది 7140 ఎకరాలలో రైతులు పత్తి పంటను సాగు చేస్తుండగా.. వర్షాలతో పంట దెబ్బతింది. కొన్నిచోట్ల పంట ఉరకెత్తింది. పత్తికాయలు గుడ్డి పత్తిగా పంటకు తీవ్రనష్టం వాటిల్లుతోంది... 5

శివారెడ్డిపై చర్యలు తీసుకోవాలి

గుంటూరు అత్యవసర విభాగంలో ఎక్సరే టెక్నీషియన్ శివారెడ్డిపై చర్యలు తీసుకోకపోతే కఠిన నిర్ణయాలు తీసుకుంటామంటూ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సింగ్ యూనియన్లు హెచ్చరించాయి. స్పిరిట్ వ్యర్థం చెయ్యొద్దన్నందుకు శివారెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడారని వారు దుయ్య బట్టారు. 8

మద్యం దుకాణాన్ని మార్చండి

విజయవాడ పటమట లంక చేపల మార్కెట్ వద్ద ఉన్న మద్యం దుకాణాన్ని వేరొక చోట తరలించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సీపీఐ 9, 14 డివిజన్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడారు. 2

మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కాంట్రాక్టర్ నుండి వేతనాలు ఇప్పించాలని ఏపి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నగర అధ్యక్షుడు ఒ.ఎల్.రావు కోరారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సోమవారం యూనియన్ నాయకులు వినతి పత్రం అందించారు. 4

ఆక్రమణల చెరలో ఉన్న ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని కాపాడాలని కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. కళాశాలకి చెందిన స్థలం ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు గులాబితోట వద్ద కళాశాలకి చెందిన స్థలాన్ని సంఘం నేతలు సోమవారం పరిశీలించారు. 3

పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు

- 113 దుకాణాలకు పూర్తయిన లాటరీలు

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్‌టీఆర్ జిల్లా పరిధిలో 113 ప్రైవేటు మద్యం దుకాణాలను లాటరీ ద్వారా కేటాయించే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టి, విజయవంతంగా పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ, గురునానక్ కాలనీ ఎన్ఏసీ కళ్యాణమండపంలో నూతన మద్యం విధానానికి సంబంధించి లాటరీ ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ జరిగింది. ఎన్‌టీఆర్ జిల్లా వ్యాప్తంగా 113 మద్యం షాపులకు 5,825 మంది దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, పటిష్ట ప్రణాళికతో జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా ఆధ్వర్యంలో లాటరీ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గెజిట్ సీరియల్ నంబరు ప్రకారం లాటరీ ద్వారా దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా దుకాణాలను కేటాయించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సృజన, విజయవాడ ప్రొహిబిషన్, -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

పల్లె పండుగలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం

సభ ముఖంగా ఆదేశాలిచ్చారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నందివాడ, గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల్లోని 43 గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని, అక్కడ నీటిని ఓ బాటిల్ లో పట్టి మరీ సమస్య చెప్పారు. దీనిపై గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా శాఖ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అక్కడి సమస్యను తీర్చాలని ఆదేశించారు. పెండింగ్ లో మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైను విషయాన్ని పీఎం నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్తానని పవన్ అభయం ఇచ్చారు.

సర్పంచులు రోడ్లపాలయ్యారు : మంత్రి కొల్లు

ఎక్సైజ్, గనులు.శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో రోడ్లు వేసిన వారు రోడ్లు పాలయ్యారు. సకాలంలో బిల్లులు చెల్లించపోవడంతో సర్పంచులు ఆస్తులు అమ్ముకునే పరిస్థితిని తీసుకొచ్చారు. కేంద్రం విడుదల చేసిన రూ.12 వేల కోట్ల నిధులు కూడా సక్రమంగా ఖర్చు చేయలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే రూ.4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందులో ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా,ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ కమిషనర్ కృష్ణతేజ, ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మీ, సర్పంచ్ బాకీ రమణ, ముసుబోయిన విజయకుమారి పాల్గొన్నారు.

పవన్ సభలో.. 'అపశ్రుతి'

కంకిపాడు జరిగిన పవన్ సభకు వచ్చిన ఓయువతి స్పృహ కోల్పోయింది. దీంతో అంబులెన్స్ లో ఆసుపత్రి కి .. హుటాహుటిన తరలించారు. యువతి స్పృహ కోల్పోవడం తో ఆసుపత్రి కి తరలించేంత వరకు కాసేపు సభ ప్రాంగణం సమీపంలో .. గందరగోళం నెలకొంది.

కొరవడిన పారిశుద్ధ్యం... వీధుల్లో దుర్గంధం

చేసేవారు లేకపోవడంతో దుర్గంధం నెలకొంది. చెత్తాచెదారంతో నిండి మురుగు నీరు రోడ్లపైకి, ఇళ్ళ ముందు పారుతోందని పలు వార్డుల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించి ఆటోలు మరమ్మత్తులు గురైనా పంచాయతీ అధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో నివాసాల మధ్య చెత్త పేరుకుపోయి దోమలు ప్రబలుతున్నాయి. రూ.లక్షలు పోసి తడి పొడి చెత్త వేరు చేసే డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగినా అది నిరుపయోగంగానే ఉంది. ఏ వీధిలో చూసినా పోగైన చెత్త దర్శనమిస్తోంది. పారిశుధ్య కార్మికులు వేకువ జామునే రోడ్లపైకి వచ్చి వీధులను ఊడుస్తున్నా.. కూడళ్ళు, వీధుల్లో రోడ్ల పక్కన చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తేయడం లేదు. మురుగు ,చెత్త నుంచి వస్తున్న దుర్గంధంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాల్వలను ఎప్పుడో ఒకసారి శుభ్రం చేస్తున్నారు. దీంతో కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు పారడం లేదు. కొన్నిచోట్ల మురుగు కాల్వల్లో మట్టి పేరుకుపోయి పిచ్చి మొక్కలు పెరిగాయి. ఇక పలు ప్రాంతాల్లో కరెంట్ స్తంభాలకు వీధిలైట్లు అమర్చకపోవడంతో ఆయా ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది. దుర్గంధాన్ని భరించలేక, వీధిలైట్లు లేక అంధకారంలో గత్యంతరం లేని స్థితిలో దుర్భర పరిస్థితుల్లో మురుగుచెంతనే పలు వార్డులోని స్థానికులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అంటువ్యాధులు ప్రబలి విపత్కర పరిణామాలు చూడు తీసుకునే అవకాశం ఎక్కువగా ఉంది.

పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాస్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు ఒక బృందంగా, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిస్టిలరీస్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ బి.స్వాతి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్వీ రామశివ మరో బృందంగా లాటరీ ప్రక్రియను నిర్వహించినట్లు వివరించారు. రెండు హాళ్లలో వీడియోగ్రఫీ, సీసీ టీవీ కెమెరాల నిఘా మద్య షాపుల వారీగా లాటరీ ప్రక్రియను నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్, ట్రాఫిక్‌తో పాటు వివిధ శాఖల సమన్వయంతో ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా పూర్తిచేసినట్లు కలెక్టర్ వివరించారు.

తీర ప్రాంత గ్రామాల అభివృద్దే లక్ష్యం

విశాలాంధ్ర-కృత్తివెన్ను : తీర ప్రాంతంలో గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లం గ్రామ పంచాయతీలో 32 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. నిడమర్రు గ్రామ పంచాయతీలో 45 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. తీర ప్రాంత గ్రామాల్లో సమగ్రంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు కాగిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం కన్వీనర్ పంచకర్ల సురేష్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పడవల కొండ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు, కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, సర్పంచ్ బస్వాని బంగార్రాజు, బొర్రా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాన్ని తొలగించాలి

విశాలాంధ్ర-విజయవాడ: పటమట లంక చేపల మార్కెట్ వద్ద ఉన్న మద్యం దుకాణాన్ని వేరొక చోట తరలించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఐ 9, 14 డివిజన్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ అమలవుతున్న సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఉన్న మద్యం దుకాణం వలన ఇబ్బందులకు గురవుతున్న స్థానిక మహిళలు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొత్తగా ఈ ప్రాంతంలో ప్రారంభించబోతున్న మద్యం షాపుని ఇక్కడి నుంచి తరలించి వేరొక చోట ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ధర్నాకి అధ్యక్షత వహించిన సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు ఇక్కడ ఉన్న మద్యం దుకాణం వలన ఎదుర్కొంటున్న సమస్యలు వినతిపత్రం రూపంలో సమర్పించినా సరైన స్పందన లేదన్నారు. దీంతో ఈ ధర్నా కార్యక్రమం చేపట్టామన్నారు. ఒక వ్యక్తి స్వలాభం కోసం కాకుండా కొన్ని వేల మంది ప్రజల ఇబ్బందులను పరిగణలో తీసుకొని మద్యం దుకాణాన్ని ఇక్కడి నుంచి తరలించడంలో ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు దోనేపూడి సూరిబాబు, ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, మహిళా సమాఖ్య నాయకురాలు లంక నాగమణి, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి గోవిందరాజులు, సీనియర్ నాయకులు ఈడే ప్రసాద్, డివిజన్ కార్యదర్శులు బిట్రా ధనరాజ్, బంకపల్లి త్రిమూర్తులు, లంక ప్రసాద్ అన్నెం జగన్నాథరావు, సైదులు, బొమ్మిడి రమాదేవి, బర్ల నాగేంద్రం, వల్లి సత్యవతి, నడకుదుటి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నాణేల పంపిణీ మేళా

కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ జీఎన్‌బీ.ఆనంద్‌కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆర్‌బిఐ ఆదేశాల మేరకు మార్కెట్‌లో తక్కువ విలువైన రూపాయి నాణేల కొరత నివారణకు నాణేల పంపిణీ మేళా నిర్వహిస్తున్నట్లు కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ జీఎన్‌బీ.ఆనంద్‌కు మార్ తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల మేరకు నాణాల కొరత నివారణకు వన్‌టౌన్ సామారంగ్ చౌక్‌లోని కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం నాణేల పంపిణీ మేళా ఘనంగా నిర్వహించారు. వన్‌టౌన్ కెనరా బ్యాంక్ విజయవాడ మెయిన్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఏ.మహేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా పది రూపాయిల నాణాలపై నెలకొన్న అపోహలను తొలిగించటంతో పాటు తక్కువ విలువైన నాణాల కొరతను నివారించేందుకు ఈ నెల 14, 15 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నాణాల పంపిణీ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రూ.10 నాణేలు చట్టబద్దమైన చెలామణీని అందిస్తాయని, కెనరా బ్యాంక్ వంటి బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు తెలిపారు. రూ.10 నాణేలు చట్టబద్ధంగా అన్ని లావాదేవీలకు ఉపయోగపడతాయని, అవి పూర్తిగా చెల్లుబాటు అయ్యే నాణేలు కాబట్టి, వ్యాపారాలు, వ్యక్తులు వాటిని నిరాకరించకూడదని తెలిపారు. బ్యాంకు సేవలలో పారదర్శకత, సౌలభ్యం, వినియోగదారుల అవసరాలకు తగ్గట్టు సేవలు అందించడమే మా ప్రధాన లక్ష్యమని ఈ మేళా ద్వారా ప్రజలకు తక్కువ విలువ గల నాణేల కొరతను తీరుస్తున్నట్లు తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని 66 బ్రాంచీల్లో రెండు రోజుల పాటు ఈ మేళా నిర్వహించి ప్రజలకు, వ్యాపారులు, రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మహేంద్రబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రధానంగా ప్రజలకు తక్కువ విలువైన నాణేల కొరతను నివారించడం, విరివిగా నాణేల వినియోగంపై అవగాహన కల్పించడమేనని తెలిపారు. మేళాలో బ్యాంక్ ప్రతినిధులు వివిధ ధాతు నాణేలు రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యాపారులు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు తమ చిన్నచిన్న లావాదేవీలకు అవసరమైన నాణేల సమస్యను పరిష్కరించున్నారు. నాణేల కొరత ఉన్న బ్యాంకు ఖాతాదారులు, స్థానిక వ్యాపారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ బీ.వరప్రసాద్, బ్రాంచ్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన పాలన : మాజీ ఎమ్మెల్యే రావి

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజలకు మెరుగైన పాలన అందించి వారికి మంచి చేసేందుకే సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నందివాడ మండలంలో పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.30.25లక్షల నిధులతో నందివాడలో గ్రామంలో రూ.40లక్షలతో, తుమ్మలపల్లిలో రూ.45.01 లక్షల నిధులతో, లక్ష్మీ నరసింహ పురంగ్రామంలో రూ.25 లక్షల నిధులతో, కుదరవల్లి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేత వెనిగండ్ల రామకృష్ణ (నాని) భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మల్లీశ్వరి, తహశీలార్ రఘురాంరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, బి.జె.పి నాయకులు దావులూరు సురేంద్రబాబు, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, యలమంచిలి సతీష్, పంచాయతీరాజ్ డిఇ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వాహణలో లోపం లేకుండా చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పారిశుద్ధ్య నిర్వహణలో ఏవిధమైన లోపం లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర ర్యటనలో భాగంగా సోమవారం కృష్ణవేణి ఘాట్, పటమట హై స్కూల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవాని భక్తులు విడిచి పెట్టే రెడ్ క్లాత్‌ను ఎప్పటికప్పుడు తీసేస్తూ పారిశుధ్య నిర్వహణ పక్కగా జరిగేలా చూడాలన్నారు. పారిశుధ్య నిర్వాహణను అధికారులు ఎప్పటికప్పుడు ప్రేవేక్షిస్తూండాలని ఆదేశాలించారు. అనంతరం పటమట హైస్కూల్ రోడ్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని ప్రజారోగ్య సిబ్బందికి ఆదేశించారు. టాయిలెట్స్ నిర్వహణలో నీటి సరఫరా, ఇంజనీరింగ్ తదితర అంశాలు ఇంజనీరింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి అసౌకర్యం లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అన్న క్యాంటీన్ కిచెన్‌లోని ప్లేట్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్‌ల స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు ఆహారంలో నాణ్యతను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొక్వాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

24న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు కోరారు. 48వ డివిజన్ చిట్టినగర్‌లో సోమవారం మున్సిపల్ కార్మికులతో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. అక్టోబరు 24వ తేదిన గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగే నగర మహాసభలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగర పాలక సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని, అధికారులను ఎన్నిసార్లు కలిసినా ఫలితం లేకపోవటం వలన సమ్మె చేశామని గుర్తు చేశారు. సమ్మె సందర్భంగా జరిగిన చర్చల్లో మంత్రులు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. దీంతో భవిష్యత్తులో కనీసవేతన చట్టం అమలు, సమాన పనికి సమాన వేతనం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెవాల్సి ఉందన్నారు. విస్తరిస్తున్న నగరం, పెరుగుతున్న జనాభాకొత్తా అదనపు సిబ్బందిని నియమించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లు లేని ఉద్యోగులకు, కార్మికులు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, నాయకులు బుద్దే రాజా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జెక్కి జేమ్స్, తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ ఎస్ఆర్ఆర్ వెంటనే చేపట్టాలి

కబ్జాకి గురైన ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని కాపాడాలి

విశాలాంధ్ర-విజయవాడ: ఆక్రమణల చెరలో ఉన్న ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని కాపాడాలని కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. కళాశాలకి చెందిన స్థలం ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో స్థానిక బీఆర్టీఎస్ రోడ్డు గులాబితోట వద్ద కళాశాలకి చెందిన స్థలాన్ని సంఘం నేతలు సోమవారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఎస్ఆర్ఆర్ కళాశాలకి చెందిన రూ.300కోట్లు విలువ చేసే 6.67 ఎకరాల స్థలం కబ్జాకి గురవుతున్నా కళాశాల యాజమాన్యం, ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. స్థలాన్ని కాపాడుకోవటం కోసం దశాబ్ద కాలంగా ఉద్యమం జరుగుతున్నా పాలకవర్గాలు ప్రభుత్వ స్థలం కబ్జాకి గురవుతున్నా నిమ్మకునీరెత్తినట్లు ఉండటం బాధాకరం అన్నారు. ఎస్ఆర్ఆర్ కళాశాలకి చెందిన స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని 2009లో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు ఎలా కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు? నగర పాలక సంస్థ ఎలా అనుమతులు ఇస్తుందని నిలదీశారు. రవీంద్రభారతి విద్యాసంస్థల అధినేత కొసరాజు వంశీకృష్ణ 4000 చదరపు గజాలు ఎలా కొనుగోలు చేశారని సందేహం వెలిబుచ్చారు. 2017లో ఇదే విధంగా స్థలం కబ్జాకి గురైన నేపథ్యంలో నిర్మాణంలో ఉన్న భవనాన్ని కూల్చేయటం జరిగిందని గుర్తు చేశారు. దసరా పండుగ సందర్భంగా కొంత మంది ప్రైవేటు వ్యక్తులు కళాశాల స్థలంలో శంకుస్థాపనకు సిద్ధం అవుతున్న తరుణంలో ఈ విషయాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే తహసీల్దార్‌ని స్థల పరిశీలన చేయటానికి పంపి జరుగుతున్న పనిని నిలుపుదల చేశారని చెప్పారు. అందుకు కలెక్టర్‌కి పూర్వ విద్యార్థుల సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఆపరేషన్ బుడమేరు చేపడతామని ప్రభుత్వం ప్రకటించటాన్ని స్వాగతిస్తూ అలాగే ఆపరేషన్ ఎస్ఆర్ఆర్‌ని నిర్వహించి ఆక్రమణదారుల నుంచి కళాశాల స్థలాన్ని కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దశల వారీ పోరాటంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని, విద్యా శాఖా మంత్రి దృష్టికి తీసుకెళతామని తెలిపారు. దాదాపు 87 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న శ్రీ రాజారంగయ్యప్పారావు అండ్ చుండూరు వెంకట రెడ్డి (ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్) ప్రభుత్వ కళాశాల స్థలాన్ని కాపాడటంలో ప్రజలు, విద్యార్థులు స్పందించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల సంఘం నేతలు దోనేపూడి కాశీనాథ్, చెరుకూరి కృష్ణ కుమార్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు లంకా జానయ్య, కార్యదర్శి చిగురుపాటి యుగంధర్‌లు మాట్లాడుతూఎన్టీఆర్ రామారావు, చలసాని శ్రీనివాసరావు, చలసాని కాంచనరావు, రావి భీమారావు వంటి అనేక మంది ప్రముఖులు ఈ కళాశాలలో విద్యాభ్యాసం చేశారని తెలిపారు. తమ ప్రాణాలను ప్రజల కోసం అర్పించిన నేతలు అవిర్భవించారని చెప్పారు...ఒక దశలో విజయవాడ నగరపాలక సంస్థలో ఎస్ఆర్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు 12 మంది కార్పొరేటర్లుగా ఉన్నారని గుర్తు చేశారు. అటువంటి రాజకీయ చైతన్యం ఉన్న కళాశాల స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా సాగే ఈ ఉద్యమంలో కళాశాల విద్యార్థులు, నగర ప్రజలు వెన్నంటి నిలవాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల స్థలాన్ని కాపాడుకోవటం కోసం విద్యార్థి సంఘాలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అదే సమయంలో జలసూత్రం శ్రీనివాసరావు అనే కబ్జాదారుడు తాను ఆక్రమించిన స్థలంలో మెరక వేసేందుకు ట్రాక్టర్‌తో మట్టి వేసేందుకు చేసిన ప్రయత్నాన్ని పూర్వ విద్యార్థులు అడ్డుకుని ట్రాక్టర్‌ని తిప్పిపంపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు అళ్ల వేణుగోపాలరావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, కేవీ.వెంకట నాంచారయ్య, న్యాయవాదులు శ్రీనివాసరావు, రాజశేఖర్, మహబూబ్ ఆజం, ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కె.కార్తీక్, ఏఐవైఎఫ్ విజయవాడ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

లోకో పైలెట్‌లకు భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తమకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ లోకో పైలెట్‌లు సోమవారం విజయవాడ రైల్వేస్టేషన్‌లో పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. ఇటీవల తమ సహచరుడు అయిన డి.ఎబినేజర్ విధులకు వస్తుండగా నైజాం గేట్‌వద్ద ఒక ఆగంతకుడు డబ్బులు ఇవ్వనందుకు అత్యంత కిరాతకంగా హత్య చేయటానికి నిరసిస్తూ అధికారులు తమకు తగినంత భద్రత కల్పించాలని అలాగే హత్యకు గురైన కుటుంబానికి పెద్దఎత్తున ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా 6వ నెంబర్ ప్లాట్‌ఫామ్ వద్ద ఉన్న క్రూ లాబీ వద్ద ఎబినేజర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ఌ అర్పించారు. ఇటువంటి సంఘటన మరొకరికి జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలని నినాదాలు చేశారు. సౌత్ సెంట్రల్ ఎంప్లాయిస్ సంఘ్ ఏజిఎస్ యద్ద నాగేంద్రబాబు, ఎఐఎల్ఆర్ఎస్ఎ డివిజనల్ సెక్రటరీ కె.రామకృష్ణ, అల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ డివిజనల్ సెక్రటరీ కె.రమేష్, ఎస్సీఆర్ఎమ్‌యు రన్నింగ్ బ్రాంచ్ సెక్రటరీ ఎమ్.క్రాంతికుమార్ మాట్లాడుతూ తమ ప్రాణాలకు భద్రత కల్పించాలంటూ ఆందోళనకు దిగారు. ముఖ్యంగా యార్డ్ ప్రాంతంలో తరచు దాడులు చేస్తున్నారని ఈ ప్రాంతంలో పెద్ద లైట్లు ఏర్పాటు చేయటంతో పాటు సిసి టీవిలు ఏర్పాటు చేయాలని, పోలీసులు సెక్యూరిటీని పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్, ఏడిఆర్ఎమ్‌లకు వినతి పత్రం అందజేశారు.

లంచగొండితనం పెరిగింది : జడ శ్రావణ్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక గత ప్రభుత్వం కంటే అధికంగా లంచగొండితనం పెరిగిందని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ఆరోపించారు. సోమవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను నెరవేర్చ లేక పోతుందన్నారు. మహిళలకి భద్రతా కలిపించలేని సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, లోకేష్ మంత్రిగా ఉండే అర్హత లేదన్నారు. 175 నియోజకవర్గల్లో ఉన్న మీ ఎమ్మెలు 20% మద్యం, ఇసుక, తదితర వాటిలో మాకు కప్పం చెల్లింపు చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇసుక, లాండ్, లిక్కర్ ఈ మూడు వాటిపై మీకు ఎందుకూ సరైన అవగాహన కల్పించలేదు అని ప్రశ్నించారు.

'పేట'లో మద్యం షాపుల విజేతలు వీరే

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో పది ప్రభుత్వ మద్యం షాపులలో లాటరీ ద్వారా దక్కించుకున్న వారు వీరే వివరాల్లోకి వెళితే జగ్గయ్యపేటలో నాలుగు షాపులకు షాపు నెం 88 లో గాలిబ్ సైదా (షేర్ మహ్మద్ పేట), 89 లో గారేపల్లి కాంతారావు (తెలంగాణ మరిపెడా) ,90 లో వేదా సత్యనారా యణ అలియాస్ గోపి (జగ్గయ్యపేట),91 లో షేక్ మహ్మద్ రఫీ (చిల్లకల్లు) లలోను ,జగ్గయ్యపేట మండలంలో నాలుగు షాపులకు గాను షాపు నెం 92 లో హిమబిందు (తెలంగాణ మున గాల), 93 లో బింగి లక్షణ (షేర్ మహ్మద్ పేట),94 లో తుమ్మేపల్లి శ్రీరామ చంద్రగుప్తా (జగ్గయ్యపేట), 95 లో 53 అడుసుమిల్లి నరసింహా రావు (బండిపాలెం)వత్సవాయి మండలంలో రెండు షాపుల గాను షాపు నెం 96 లో చెరుకుపల్లి సత్యనారాయణ (తెలంగాణ ఖమ్మం ఖానాపురం), 97 లో బండి అనూషా (తెలంగాణ సూర్యాపేట జిల్లా) లు ప్రభుత్వ మద్యం షాపులను లాటరీ పద్ధతిలో దక్కించుకున్నారు.

రాత్రుళ్లు ఇసుక రవాణా నిషేధం : తహశీల్దార్ నవీన్

విశాలాంధ్ర -పమిడిముక్కల: లంకపల్లి అప్పా రావు పేట క్వారీల నుండి రాత్రి సమయాల్లో ఇసుక రవాణా నిషేధించినట్లు తహశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు. సోమవారం సదరు ఇసుక క్వారీలో నుండి సాయంత్రం ఆరు గంటల నుంచి ఎడ్ల బండ్లు పై ఇసుక రవాణా నిషేధించామని ఎవ్వరైనా అక్రమం గా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దీనికి రెవిన్యూ సిబ్బంది ని నిఘా ఉంచామని తహశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు.

మద్యం దుకాణాల లైసెన్స్‌లు పొందిన 'లక్కీ'లు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఉయ్యూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 30 దుకాణాల లైసెన్స్ ప్రక్రియ పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా ఉయ్యూరు పరిధిలోని 9 షాపులకు 150, కంకిపాడు 7 షాపులకు 157 తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో 3 షాపులకు 157 పెనమలూరు 5 షాపులకు 77 పమిడిముక్కల 3 షాపులకు 73 తోట్లవల్లూరు 3 షాపులకు 55 దరఖాస్తులు రాగా, లాటరీ పద్ధతిలో మొత్తం 30 షాపులకు లైసెన్స్ లుదక్కించుకున్న వారు ఉయ్యూరు9షాపులు:వి.జయరామ్ ఎ.శివ ప్రసాద్ డి.వెంకటేశ్వర్లు వి.శ్రీను బాబు ఇ.వి.వి.ప్రసాద్ (రెండు షాపులు) ఎస్.శ్రీరాములు ఎ.శ్రీకాంత్ కుమార్ కె.కోటేశ్వర రావు, కంకిపాడు 7 షాపులకు: కె.పార్థసారధి జి.నాగరాజు ఎన్.పూర్ణచంద్ర రావు ఎస్.సాయి తరుణ్ పి.శ్రీనివాసరావు వి.ఫణీంద్ర బాబు పి.రాజేష్, పెనమలూరు 5 షాపులకు: ఎం.శ్రీనివాసరావు ఎ.సుధాకర్‌రెడ్డి (రెండు షాపులు) డి.వి.ఎన్. లక్ష్మి ఎ.రవితేజ , తాడిగడప మున్సిపా లిటీ 3షాపులకు: యం.సుబ్బారావు(రెండు షాపులు) కిలారు అమూల్య, పమిడిముక్కల 3 షాపులకు: తాతినేని శివరాం ప్రసాద్ టి.కృష్ణ జి.ఫణీవాసు బాబు తోట్లవల్లూరు 3 షాపులకు: జె.జివి రెడ్డి యం.సాంబశివ రావు బిహెచ్.శివ కుమార్ లకు లైసెన్స్ లు దక్కాయని అధికారులు తెలిపారు.

అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : సులభ సంపాదన మోజులో పడి గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిని కృష్ణా జిల్లా ఆత్కూరు పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నా రని ఎస్పీ ఆర్.గంగాధరరావు వెల్లడించారు. ఈ కేసులో నిందితుల వద్ద నుండి 28 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత నెల 8వ తేదీన తేల్లప్రోలు సమీపంలో హైవేపై పెట్రోలింగ్ విధుల్లో ఉన్న పోలీసులను చూసి స్కూటీ వదిలి ఇద్దరు పారిపోవడంతో అనుమానంతో స్కూటీపై ఉన్న రెండు బ్యాగులను తనిఖీ చేయగా అందులో సుమారు 28 కేజీల గంజాయి లభ్యమవ్వడంతో ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు. కేసు దర్యాప్తులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించినట్లు తెలిపారు. ఆరుగురు ఉండగా వీరిలో నలుగురు కేరళ రాష్ట్రంకు చెందినవారని, మరో ఇద్దరు ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాకు చెందిన వారన్నారు.

గంజాయి రవాణా చేసేది ఇలా

ప్రధాన నిందితుడైన నియాజ్ (34) కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్‌కి చెందినవాడని, ఇతను అగస్టిన్ అను వేరే వ్యక్తితో కలిసి బాడీ బిల్డింగ్ చేస్తూ, వారి ఫిట్‌నెస్, డైట్, విలాస ఖర్చుల కోసం సులువుగా డబ్బు సంపాదించాలని గంజాయి వ్యాపారం చేపట్టారు. నియాజ్ 2021 సంవత్సరంలో కేరళలోని ఆరూరు ప్రాంతంలో గంజాయి అమ్ముతూ అక్కడి పోలీసులకు పట్టుబడటంతో ఆరూరు పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు పంపారు. ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నాడు. గత నెల 20వ తేదీన సాధిక్ (22). మరియు ధనుష్ (20) అను ఇద్దరికి ఒక స్కూటీ ఇచ్చి ఒరిస్సాలోని కోరాపుట్ ప్రాంతానికి పంపాడు. అక్కడి వారు సాదు మాజీ(37) హేమంత్ కిలో(27) అనే వారి వద్ద సుమారు 28 కేజీల గంజాయి కొనుక్కొని అదే స్కూటీపై తిరిగి కేరళ బయలుదేరారు. తేల్లప్రోలు వద్దకు వచ్చేసరికి పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న ఆత్కూరు పోలీసు స్టేషన్ ఎస్ఐ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ గమనించి స్కూటీని అక్కడే వదిలేసి పక్కన పొలాల్లోకి పారిపోయారు. హనుమాన్ జంక్షన్ సీఐ దర్యాప్తు చేపట్టి నింది తుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. కేరళకు చెందిన నలుగురు గంజాయి సరఫరా చేసిన ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలోని మావోయిస్టు ప్రభావం ఉన్న గిరిజన ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మొత్తం ఆరుగురిని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అదుపులోకి తీసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకునే క్రమంలో చొరవ తీసుకున్న గన్నవరం ఎస్ డిపిఒ చలసాని శ్రీనివాస రావు, హనుమాన్ జంక్షన్ సీఐ సత్యనారాయణ, అ త్కూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ చావా సురేష్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ శరత్‌కుమార్, కానిస్టే బుల్స్ అంజనేయు లు, సునీల్‌కుమార్, హోం గార్డ్ రాజేష్‌లకు ఎస్పీ రివార్డులు అందించారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన **వీర్ల సుజాత, భర్త నాగరాజు,** నివాసం డోర్.నెం. 1/24, గూడెంబజారు, టెంపల్లి గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా వారి నుండి సంజాయిషీ పొందిన యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ **ది.12-10-2024**వ తేదీన షుమారు **ఉదయం 11** గంటల సమయంలో వారి నివాసం అయిన టెంపల్లి గ్రామం నుండి గన్నవరం సెంటరునకు మోటారు వాహనం మీద ప్రయాణం చేయుచుండగా వాహనానికి తగిలించిన దస్తావేజుల కవరు మార్గమధ్యంలో పడిపోయినవి. సదరు స్థిరాస్తి దస్తావేజుల వివరం **(1) దఖలు దస్తావేజు నెం. 1556/2014 (2) సేల్ దస్తావేజు నెం. 446/20213 (3) సేల్ దస్తావేజు నెం. 442/2013** అను దస్తావేజులు ఒరిజినల్స్ పోయినవి. సదరు దస్తావేజులు ఎవరికైనను దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సునకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.

V.Udaya Bhanu., B.L, J.D.C
Advocate & Notary
D.No. 40-9-54, Kala Nagar,
Vijayawada - 520 010.

విజయవాడ : తేది : 14-10-2024

జగ్గయ్యపేట పురపాలక సంఘం-ఎన్టీఆర్ జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

Roc.No.773 /2024/ E1/General Fund **Dt:14-10-2024**

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో **4** పనులకు గాను సాధారణ నిధులతో **రూ.16.15** లక్షలతో LED లైట్స్ 90 watts & 30 watts సి.సి.రోడ్లు మరియు కార్ (నాలుగు చక్రముల వాహనము) పనికి ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండర్లను కోరబడుచున్నవి. కావున సదరు ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండర్లను **ది.15-10-2024**వ నుండి **ది: 18-10-2024 ఉదయం గం. 11.00 నుండి మధ్యాహ్నం 3.00** వరకు వరకు https://tender.apeprocurement.gov.in/ ద్వారా దాఖలు చేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

Commissioner,
Jaggayyapet Municipality.

కార్మికులకు రావాల్సిన జీతాలు ఇప్పించండి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా కాంట్రాక్టర్ నుండి వేతనాలు ఇప్పించాలని ఏపి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నగర అధ్యక్షుడు ఒ.ఎల్.రావు కోరారు. సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు యూనియన్ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఒ.ఎల్.రావు మాట్లాడుతూ 106 మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు 25 ఏళ్ల నుండి ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లు తెలిపారు. మూడేళ్లుగా జీతాలు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ, పి ఎఫ్, కాంట్రాక్టర్ కట్టడం లేదని, న్యాయ సమ్మతంగా రావాల్సిన జీతాలను ఇప్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ జి ఓ ప్రకారం 40 నెలలుగా ఇవ్వాల్సిన అరియర్స్ కూడా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణాజిల్లా కలెక్టర్, ఎస్పీ, కృష్ణాజిల్లా లేబర్ ఆఫీసర్‌కి, విజయవాడ డిప్యూటీ లేబర్ కమిషనర్‌కి ఇచ్చినట్లు ఒఎల్ రావు తెలిపారు.

లాటరీతో మద్యం షాపుల ఎంపిక

నిరీక్షిస్తున్న దరఖాస్తుదారులు

విశాలాంధ్ర-కూచిపూడి : మద్యం షాపులకు సోమవారం ఉదయం 8 గంటల నుంచి మచిలీపట్నం హిందూ కళాశాల ప్రాంగణంలో లాటరీ పద్ధతిలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రభుత్వం మార్గదర్శకాలకనుగుణంగా నిష్పక్షపాతంగా ప్రతిష్టవంతంగా నిర్వహించినట్లు మొవ్వ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి వరాల రాజు పేర్కొన్నారు. మొవ్వ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 11 షాపులకు లభించిన 274 దరఖాస్తులలో జేసీ గీతాంజలి శర్మ పర్యవేక్షణలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పరిశీలనలో 11 మందిని లాటరీ పద్ధతిలో ఎంపిక చేసినట్లు తెలిపారు. మొవ్వమండలంలోని 35వనెంబర్ షాపుకుబొమ్మినేనిశ్రీధర్ రావు, 36 నెంబర్ షాపుకు మురారి శివ నాగరాజు, 37వనెంబర్ షాపుకుకర్లపద్మావతి, 38వ నెంబర్ షాపుకు గీతా మహేష్ బాటే, చల్లపల్లి మండలంలోని 39 వ నెంబర్ షాపుకు సమ్మెట వెంకటరావు, 40 నెంబరు షాపుకు జి శ్రీనివాస్, 41 నెంబర్ షాపుకు వేములపల్లి రమేష్ బాబు, 42వ షాపుకుకర్లరామకృష్ణారావు, ఘంటసాల మండలంలోని43వవనెంబర్ షాపుకు తుమ్మల వెంకటేశ్వరరావు, 44 నెంబర్ షాపుకు వేమూరి శ్రీనివాసరావు, 45వనెంబర్ షాపుకు పరిశేమామిళ్లయ్య లాటరీద్వారా ఎంపిక అయ్యారని, లైసెన్స్ ఫీజుగాసంవత్సరానికిఒక్కొక్కరు55 లక్షల రూపాయలుచెల్లించనున్నట్లు తెలిపారు. అయితే గీత కార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాలకు 50% సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు.

అలుపెరుగని బాలల హక్కుల నేత టి.వి.

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్) : వీధి బాలల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు, నగర ప్రథమ మేయర్ టి.వెంకటేశ్వరరావు(టీవీ) అని ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ అరవ రమేష్ కొనియాడారు. విజయవాడ నగర ప్రథమ మేయర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన టి.వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా సోమవారం హనుమాన్‌పేటలో ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ టి.వి.భవన్‌లో చైల్డ్ లైన్-1098 ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. రమేష్ మాట్లాడుతూ టీవీ మార్గం అందరికీ ఆదర్శ అని అన్నారు. టీవీ కుమారులు టి రమేష్,టి సురేష్ తండ్రి ఆశయాల సాధనకై కృషి చేస్తున్నారన్నారు.ఇందులో భాగంగా వివిధ సేవా కార్యక్రమాలు వారి కుటుంబం ద్వారా ప్రతి సంవత్సరం నిర్వహించడం గర్వించే విషయమని తెలిపారు. ఎస్ కే సి వి ట్రస్ట్ మేనేజర్ కె చంద్ర,బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రెటరీ కె ప్రకాష్ కుమార్ వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సిబ్బంది బాలలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బల్లిపర్రులో సప్తగిరి గ్రామీణ బ్యాంకు ప్రారంభం

విశాలాంధ్ర-పెడన: పెడన మండల పరిధి లోని బల్లిపర్రు గ్రామంలో నూతన సప్తగిరి బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయాన్ని సప్తగిరి బ్యాంక్ చైర్మన్ ఏ ఎస్ ఎన్ ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకు సేవలను వేగవంతంగా అందిస్తారని అన్నారు. రీజనల్ మేనేజర్లు శ్రీరామ్, జిఎంవి ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు విద్యార్థిని ప్రియ

విశాలాంధ్ర-చల్లపల్లి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో చల్లపల్లి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని బంగారు పథకం సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపల్ డి సురేష్ సోమవారం తెలిపారు. అక్టోబర్ 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు తిరుపతిలో ఈ పోటీలను నిర్వహించారు. ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి గూడపాటి ఏక్తా ప్రియ అండర్ -14 (18 కేజీ -20 కేజీ) విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు మేనేజ్‌మెంట్, ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీ కృష్ణకి, రీజనల్ ఇన్చార్జి జంపాని రాజేష్ బాబుకి, తల్లిదండ్రులకు, కోచ్ కే.సుబ్బుకి, ఎస్.జాహ్నవికి ప్రిన్సిపల్ సురేష్ ధన్యవాదాలు తెలిపారు.

వరల్డ్ కూచిపూడి డాన్స్ డే వేడుకలు జరిగేనా..?

నాట్యం చేస్తున్న వెంపటి చినసత్యం

విశాలాంధ్ర-కూచిపూడి : అక్టోబర్ 15వ తేదీ అనగానే ప్రతి కళాకారుడికి గుర్తుకు వచ్చేది కూచిపూడి నృత్యస్రష్టవెంపటి చినసత్యం జయంతి. ఏటా ఈయన జయంతిని పురస్కరించుకుని కొన్నేళ్లుగా వరల్డ్ కూచిపూడి డ్యాన్స్ డే వేడుకలు దేశ విదేశాలలో నిర్వహిస్తున్నారు. గతేడాది పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం జయంతి సందర్భంగా అప్పటిప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వరల్డ్ కూచిపూడి డ్యాన్స్ డే' సందర్భంగా అప్పటి సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా ఈ వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించగలమని ప్రకటించారు. అయితేఈ ఏడాది ఆ వేడుకలుజరిగే అవకాశాలు ఉన్నాయా? కళాకారులు తమ అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కూచిపూడిలో వెంపటి చినసత్యం 94వ జయంతిని పురస్కరించుకుని ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాక పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కళాకారులు తరలివచ్చి బృందనాట్యాలుమహా బృందనాట్యం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనని స్మరించుకోవడం చంద్రుని ఓ నూలపోగుఅన్నమాదిరిగా "విశాలాంధ్ర"కళ నీరాజనాలు అర్పిస్తోంది. ఆయన వద్ద వేలాదిమంది నాట్య శిక్షణ పొంది నేడు దేశ విదేశాలలో కూచిపూడి బావుటనుఎగర వేస్తున్నారు. దీనికి ఆయనశిష్యురాలైన రాజమహేంద్రవరం ఎంపీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కుమార్తె దగ్గుబాటి పురంధేశ్వరి చొరవ చూపి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జయంతి వేడుకలు నిర్వహించడానికి కృషి చేయాలని సూచిస్తున్నారు.

వైసీపీ పాలనలో గ్రామాభివృద్ధి నిర్వీర్యం : ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-కంచికచర్ల : వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధిని నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ నాయకుల దే అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆరోపించారు. పల్లెలను ప్రగతి బాట పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని కంచికచర్ల పట్టణ పరిధిలోని వార్డులో ఎన్ఆర్ఈజీఎస్, మరియు పంచాయతీ రూ.22 లక్షల 15వ ఆర్థిక సంఘప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన 33 సీసీ రోడ్ల మరియు ఎన్ఆర్ఈజీఎస్ కోటి రూపాయల నిధులతో పట్టణ పరిధిలోనిపలు వార్డుల నందు డ్రైనేజ్ సిసి రోడ్లు నూతన నిర్మాణా లకుఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో పాటు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి తో పాటు ఎన్డీఏ జనసేన నాయకులతో కలిసి శంకుస్థాపనలు సోమవారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దోచుకోవటం దాచుకోవటం తప్ప గ్రామాలు ప్రజల అభివృద్ధినీ పట్టించుకున్న నాధుడు లేడని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేకు జనసేన నందిగామ నియోజకవర్గ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవిని స్థానిక నాయకులు కార్యకర్తలు స్వాగతలు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు,సర్పంచ్ వేల్పులు సునీత శ్రీనివాసరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, నన్నప నేని నరసింహారావు,జనసేన నాయకులు నాయిని సతీష్, దేవిరెడ్డి శ్రీనివాసరావు, ఓంకార్, ఎంపీడీవో లక్ష్మి కుమారి, సిఐ చవాన్, పిఆర్,డి ఈ ఎం శ్రీనివాస్, పిఆర్ ఏఈ రవికుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రమాదేవి, మండల సమైక్య అధ్యక్షురాలు నల్ల నాగుల అరుణ పాల్గొన్నారు.

కూచిపూడి ఆరోగ్య ఉపకేంద్రంలో 77 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం కూచిపూడి సచివాలయ ప్రాంగణంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా 77 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి సంచార వైద్యాలయం (104) ద్వారా మందులను అందజేశారు. అయితే రోగులకు అవసరమైన మందులలో అందుబాటులో లేని మందులను మెడికల్ షాపులు ద్వారా కొనుగోలు చేసుకోవడానికి సిఫార్సు చేశారు. ఈయనకు సూపర్వైజర్ బి విజయ్ కుమార్, ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు, ఏ. ఎన్.ఎం. డి వసుంధర, 104 డీఈవో కే కోమలి, ఆశా వర్కర్స్ జశాంక, విజయలక్ష్మి, శ్యామల,పద్మజాకుమారి సహకరించారు.

కిడ్నీ బాధితునికి ఐవీఎం సురేష్ సాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లికి చెందిన కిడ్నీ బాధితుడు అబ్దుల్ సుభానికి ఐవీఎం ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ అండగా నిలిచారు. ఆదివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని ఐవీఎం ట్రస్ట్ కార్యాలయంలో సుభాని పిల్లలు నజ్రీన్, సుహాన్ విద్యాభ్యాసం కోసం రూ.ఇరవై వేలు ఆర్థిక సహాయం అందచేశారు. సుభానికి రెండు కిడ్నీలు దెబ్బతిన్న నేపథ్యంలో అతనికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ సమయంలో తనవంతు ఆర్థిక సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఐవీఎం ట్రస్ట్ డైరెక్టర్ వేములపల్లి రోజా, ప్రముఖ న్యాయవాది తుటారం ప్రసాద్, పట్నాల రాజా, మస్తాన్ పాల్గొన్నారు.

'పల్లె పండుగ' ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : 'పల్లె పండుగ ప్రగతికి సోపానాలని' ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మొవ్వ మండలం కాజలో రూ.35 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ల పనులకు సోమవారం భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించి పల్లె పండుగకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడాలి భవాని, ఎండిఓ జి. విమాదేవి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, టీడీపీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, యార్లగడ్డ చందు, సుబ్బారావు, పంచాయతీరాజ్ ఏఈ వాసుదేవరావు, కార్యదర్శి ఏ డి వి ఎల్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పమిడిముక్కలలో...

విశాలాంధ్ర-పమిడిముక్కల: పమిడిముక్కలలో పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుందని ఈఓపిఆర్డి డి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల కుమార రాజా కార్యాలయం వారు ప్రకటించిన విధంగా మండలంలోని మేడూరు హనుమంతపురం ఐనంపూడి లో జరుగుతాయని అదే విధంగా 16న తోట్లవల్లూరు మండలంలో తోట్లవల్లూరు గరికపర్రు పెనమకూరు 17న పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ వింజరంపాడు 18న పామర్రు మండలం లోని పెదమద్దాలి బల్లిపర్రు 19న పమిడిముక్కలలో మర్రివాడ తాడంకి కపిలేశ్వరపురం 20న పెదపారుపూడి లోని యలమర్రు పెదపారుపూడి చినపారుపూడి లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహింస్తారని సదరు గ్రామాల్లో కొత్త గా నిర్మించనున్న సిమెంటు రోడ్లు శంఖుస్థాపన కార్యక్రమాలు ఉంటాయని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా పాల్గొన్నున్నారని వెంకటేశ్వరరావు తెలిపారు.

నేడు రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 15న గన్నవరం రిటైడ్ ఉద్యోగుల భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం1 వరకు నిర్వహిస్తామని అన్నారు. విజయవాడ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు, కృష్ణ సాయి దంతవైద్యశాల డాక్టర్స్ .టెస్టులు నిర్వహిస్తారు..రిటర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గ్రామాల్లో 'పల్లెపండుగ'

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు సోమవారం పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన గ్రామసభల్లో నరేగా పథకం ద్వారా అభివృద్ధి చేయాల్సిన రహదారుల పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు మండలకేంద్రం విస్సన్నపేట సహా మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, నరేగా ఏపీఎం అనూరాధ, ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, ఆయా గ్రామ సర్పంచులు, వివిధశాఖల అధికారులు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

కేవీకే ప్రధాన శాస్త్రవేత్తగా సుధారాణి బాధ్యతలు

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తగా డాక్టర్ డి. సుధారాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ సుధారాణి ఉయ్యూరు చెరకు పరిశోధన స్థానంలో సీనియర్ శాస్త్రవేత్తగా విధులను నిర్వర్తించి బదిలీపై ఘంటసాలకు విచ్చేశారు. కేవీకే శాస్త్రవేత్తలు సమన్వయంతో రైతులకు పలు సూచనలు అందజేస్తామన్నారు. డాక్టర్ సుధారాణిని కేవీకే శాస్త్రవేత్తలు వి. మంజువాణి ,బి. నవీన్ జీ .కృష్ణవేణి ఎం .వెంకటలక్ష్మి ,సుబ్బారెడ్డి, సాయి ,తదితరులు అభినందించారు.

కమిషనర్‌ను కలసిన మున్సిపల్ షాపింగ్ అసోసియేషన్ నాయకులు

విశాలాంధ్ర-గుడివాడ : కమిషనర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాసరావును సోమవారం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ షాపింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు యోగ మిత్ర శ్రీనివాస్, కార్యదర్శి కొత్త సుబ్బారావు. సభ్యులు సయ్యద్ గఫార్, సభ్యులు పాల్గొన్నారు.

పత్తి పంటకు వర్షం దెబ్బ

విశాలాంధ్ర-తాడికొండ: ఈ ఏడాది మండలంలో 7140 ఎకరాలలో రైతులు పత్తి పంటను సాగు చేస్తు న్నారు. అయితే నిత్యం కురుస్తున్న వర్షాల వల్ల పంట దెబ్బతింది. కొన్నిచోట్ల పంట ఉరకెత్తింది. పత్తి కాయలు గుడ్డి పత్తిగా మారుతు న్నాయి. కాయలు పాసిపోయి పనికి రాకుండా పోతున్నాయి. నిత్యం కురుస్తున్న వర్షాల వల్ల పూత, పిందే, కాయలు నేల పాలు అవుతున్నాయి. చేతికొచ్చిన పంట పనికిరాకుండా పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే ఎకరాకు 15 నుండి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. నిత్యం కురుస్తున్న వర్షాల వల్ల దిగుబడి గణనీయంగా తగ్గిందని రైతులు వాపోతున్నారు. వాతావరణ పరిస్థితులు ఇలానే ఉంటే రైతులకు అప్పుల బాధ తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా చోట్ల పంట గుడ్డికాయ దశకు చేరింది.

రేపు పల్లె పండుగ వారోత్సవాలు



విశాలాంధ్ర-పొన్నూరు: మండలంలో ఈనెల 16వ తేదీన పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల ఎంపీడీవో చంద్రశేఖర రావు సోమవారం మీడియా ద్వారా తెలిపారు. 14వ తేదీన నిర్వహించవలసిన పల్లె పండుగ కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. అధికారులు విధిగా హాజరవ్వాలన్నారు.

రోడ్లపైకి ఆవులు వదిలితే చర్యలు

విశాలాంధ్ర-మంగళగిరి: నగరంలో ఆవులను రోడ్లపైకి వదిలితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఆవుల యజమానులను కమిషనర్ అలీమ్ భాష సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై ఆవులు సంచారం అధికంగా ఉండుటవలన రోడ్లమీద వెళ్లే వాహనదారులు, పాదచారులకు, ఆటంకం, ప్రాణ నష్టం ప్రమాదములు, పారిశుధ్యమునకు ఇబ్బందిగా ఉండటం వలన ఆవులను నగర పరిధిలోని రోడ్లమీదకు వదిలి వేయరాదని మైకు ద్వారా కరపత్రముల ద్వారా అనేకమార్లు సమావేశంలో ద్వారా తెలియజేయడమైనది. అయినప్పటికీ ఆవులను నగరంలో విచ్చలవిడిగా వదులుచున్నారు. ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థ చట్టం 1994 ననుసరించి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్చరించారు.

పెద్దలకు మాత్రమే సినిమాలకు పిల్లలకు అనుమతా?

హైకోర్టులో కేసు వేస్తాం.. దిలీప్ రాజా

విశాలాంధ్ర-తెనాలి : ఎ-సర్టిఫికెట్‌తో విడుదల అవుతున్న పెద్దలకు మాత్రమే మార్కు సినిమాలకు యు/ఎ సర్టిఫికెట్ పేరుతో తల్లిదండ్రుల పర్యవేక్షణలో పిల్లలు చూడవచ్చని కేంద్ర ఫిలిం సెన్సార్‌బోర్డ్ యు/ఎ సర్టిఫికెట్లను జారీ చేయడం నేరపూరిత చర్యగా మా-ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు, సినీ దర్శకుడు దిలీప్ రాజా వ్యాఖ్యానించారు. దీని ప్రభావం 18 సంవత్సరాలలోపు పిల్లల జీవితాలపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై గతంలో కాగ్ భారత సెన్సార్ బోర్డ్‌ను తప్పు పట్టిందని ఆయన గుర్తు చేశారు. స్థానిక మా-ఏపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే అరచేతిలో సెల్‌ఫోన్ ద్వారా పోర్న్ సైట్లను పిల్లలు చూస్తూ తల్లిదండ్రులకు ప్రశ్నార్థకంగా మారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. యు సర్టిఫికెట్ సినిమాలను ఎవరైనా చూడవచ్చని ఎ సినిమా పెద్దలకు మాత్రమేనని ఎస్ సర్టిఫికెట్ సినిమాలకు కేవలం డాక్టర్లు, సైంటిస్టులకు మాత్రమే పరిమితి చేస్తూ సెన్సార్ నిబంధనలు ఉండగా యు/ఎ పేరుతో పిల్లలను అనుమతించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యు/ఎ సర్టిఫికెట్ వల్ల 30% వినోదపన్ను మినహాయింపు కోసం కొందరు ఇలాంటి సర్టిఫికెట్లు లంచాలు ఇచ్చి తెచ్చుకుంటున్నారని కాగ్ తెలియజేసిందన్నారు. గతంలో సెన్సార్ బోర్డు సీఈవో రాకేశ్‌కుమార్ లంచం తీసుకుంటూ పట్టుబడి అరెస్ట్ అయ్యారని దిలీప్‌రాజా వివరించారు. ప్రముఖ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల చట్టం మేరకు సెన్సార్ బోర్డ్‌పై హైకోర్టులో కేసు వేస్తామని చెప్పారు. పిల్లలపై లైంగిక అత్యాచార నిరోధక చట్టం ప్రకారం ఎందుకు సెన్సార్ బోర్డ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోకూడదని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో మిలటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అన్ని రంగాలలో అభివృద్ధి సూచికలను ఏర్పాటు చేసుకొని రూపొందించే స్వర్ణాంధ్ర-2047 దార్శనిక ప్రణాళికలో భాగంగా జిల్లా విద్యాశాఖ ద్వారా జిల్లా స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వం, చర్చ పోటీలలో గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, సమగ్ర శిక్ష అడిషనల్ కో-ఆర్డినేటర్ విజయలక్ష్మి, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు బహుమతులతో పాటు సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిణి శైలజ వివరిస్తూ జిల్లాలోని 18 మండలాల నుంచి వివిధ పాఠశాలలోని 89 మంది విద్యార్థులు వ్యాస రచన, వక్తృత్వం, చర్చ పోటీలలో పాల్గొన్నారన్నారు. ఒక్కో అంశం నుండి ముగ్గురిని విజేతలుగా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ కోమలి పద్మ, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ లక్ష్మీ, డిఈఓ శైలజ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, సిపిఓ శేషశ్రీ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని గ్రామాల్లో గొడవర్రు, వీర్లపాలెం, పెదకొండూరు గ్రామాల్లో సోమవారం అధికారులు, కూటమి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో మంజూరైన డొంక రోడ్డు, కలవర్టర్లకు టెంకాయలు కొట్టి భూమి పూజ జరిపారు. మొత్తం మూడు గ్రామాలకు గాను 35 లక్షలతో రోడ్లు నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బివిఎన్ సాయికుమార్, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, ఇఓపిఆర్డి జవహర్లాల్ నెహ్రూ, పంచాయతీరాజ్ డిఇ గుప్త, ఏఈ గోవర్ధన్,ఇన్చార్జి ఎంపిపి షేక్ జబీనా, మండల టీడీపీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు పునర్జీవం పోస్తున్న పవన్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామ స్వరాజ్య స్థాపన కోసం తన జీవిత పర్యంతం కలలు కన్న మహాత్మాగాంధీ కలలను సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగు లేస్తుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో పూర్తిగా నిర్వీర్యం అయిపోయిన పంచాయతీ వ్యవస్థకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పునర్జీవం పోస్తున్నారన్నారు. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న పల్లె పండుగ పోస్టర్లను సోమవారం అయన శ్రీనివాసరావుతోటలో ఆవిష్కరించారు. గ్రామాల రూపురేఖలు మార్చనున్న పల్లె పండుగ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నగర జన సేన నాయకులు మహబూబ్ బాషా, వడ్డే సుబ్బారావు, స్టూడియో బాలాజీ, ఇల్లా చిరంజీవి, తోట సాంబశివరావు, బియ్యం శ్రీను, తేజ తదితరులు పాల్గొన్నారు.

యువ వైఖానస అసోసియేట్స్ ప్రారంభం

విశాలాంధ్ర, తెనాలి : వైఖానస సేవా సంఘం తెనాలికి అనుబంధంగా యువ వైఖానస అసోసియేట్స్‌ను సోమవారం గంగానమ్మపేటలోని వేణుగోపాల స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో ప్రారంభించారు. సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ మేడూరి శ్రీనివాసమూర్తి అధ్యక్షత వహించారు. గౌరవాధ్యక్షులు వైఖానస ఆగమ బ్రహ్మ దీవి లక్ష్మీనరసింహాచార్యులు అసోసియేట్స్‌ను ప్రారంభించారు. దీనికి కన్వీనర్‌గా డాక్టర్ నారాయణ అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డాక్టర్ మేడూరి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మరో 15 మంది సభ్యులు ప్రాథమికంగా ఆశయాలకు తగిన విధంగా అసోసియేట్ రూపాంతరం చెందేందుకు కో కన్వీనర్లుగా నియమించారు. 15 అంశాలతో కూడిన సేవలను అందించేందుకు సభ్యుల సూచనల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. కార్యక్రమంలో కోశాధికారి దీవి వియోగానంద చక్రవర్తి, సెక్రటరి టి అనంత ఆచార్యులు, వివేకా విద్యాసంస్థల ప్రిన్సిపాల్ దీవి రాధాకృష్ణమాచార్యులు, దీవి శ్రీనివాస దీక్షితులు, తమిరిశ హరిబాబు, శ్రీకాంత్, యశ్వంత్, సాయివేదాంతం తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూ విద్యార్థినికి పవర్ లిఫ్టింగ్ క్రీడలో కాంస్య పతకాలు

విశాలాంధ్ర-మంగళగిరి: కేఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో బిబిఎ చదువుతున్న జ్ఞాన దివ్య అనే విద్యార్థిని ఈ నెల 4 నుండి 13 వరకు దక్షిణాఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ క్రీడల్లో ఇండియా తరుపున అత్యంత ప్రతిభ కనబరిచి నాలుగు కాంస్య పతకాలను సాధించినట్లు వర్శిటీ ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వర్శిటీలో క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణిస్తున్న వారికి తమ వర్శిటీలో వంద శాతం ఫీజు రాయితీ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ పాల్గొని విద్యార్థిని జ్ఞాన దివ్యను అభినందించారు.

CHANGE OF NAME

I, BACHINA ARUNA KUMARI (Old Name), W/o. Bachina Suresh, Resident of Flat No.407, Lakshmi Nivas, Vikas Nagar 10th Line, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my name as BACHINA ARUNA (New Name) W/o. Bachina Suresh. Hereafter my name is known as BACHINA ARUNA (New Name) W/o. Bachina Suresh.

CHANGE OF NAME

I, Janardhan Babu. A (Old Name), S/o. Rama Subbaiah Akula, R/o. D.No. 12-203/6/1/B-502, Gowtham Towers, Navodaya Colony, Tadepalli, Guntur dist., A.P. I, have changed my name as JANARDHANA BABU AKULA (New Name). Here after my name is known as JANARDHANA BABU AKULA.

CHANGE OF NAME

I, ROOPA SUNDARI VANUKURU (Old Name), W/o. Vanukuru Ravi Kanth, Resident of Door No.195, 2nd Line, Maruthi Nagar, Gurralavari Veedhi, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my name as ROOPA SUNDARI LAKKIMSETTY (New Name) W/o. Vanukuru Ravi Kanth. Hereafter my name is known as ROOPA SUNDARI LAKKIMSETTY (New Name) W/o. Vanukuru Ravi Kanth.

చర్మ వ్యాధులపై నిర్లక్ష్యం తగదు

సీనియర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ పీవీకేఆర్ రామకృష్ణ



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : శరీరానికి రక్షణ కవచం లాంటి చర్మానికి సంబంధించి వస్తున్న వ్యాధులు పట్ల నిర్లక్ష్యం తగదని సీనియర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ పీవీకేఆర్ రామకృష్ణ హెచ్చరించారు. వృద్ధాప్యంలో చర్మంలోని ఇమ్యూనిటీ మెకానిజం తగ్గిపోవడంతో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'చర్మ వ్యాధులు-సమస్యలు'పై జరిగిన ఆరోగ్య సభకు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పీవీకెఆర్ రామకృష్ణ మాట్లాడుతూ వృద్ధాప్యంలో చర్మంలో మార్పులు చోటు చేసుకోవడం తప్పనిసరి అని, కనుక ఆ మార్పుల వల్ల నష్టం కలగకుండా జాగ్రత్తపడాలని సూచించారు. వృద్ధులు సెల్ఫ్‌స్కిన్ కేర్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని, పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవడం.. ఎండకి తిరగకుండా ఉండటం.. చర్మాన్ని శుభ్రంగా ఉంచుకోవడం అత్యవసరమన్నారు. స్మోకింగ్, డ్రింకింగ్ వల్ల చర్మం దెబ్బతింటుందని, చర్మ రక్షణ విషయంలో నీటి పాత్ర కూడా ఎక్కువగా ఉంటుందని, మంచినీళ్లు ఎక్కువగా తాగాలన్నారు. చర్మ సౌందర్యం కోసం వివిధ రకాల కంపెనీలు విడుదల చేసే మాయిశ్చరైజర్లు వాడటం మానివేయాలని, నేడు వస్తున్న సౌందర్య సాధనాలు, సబ్బులు, క్రీములు, షాంపూ వల్ల మంచి కన్నా చెడే ఎక్కువ అన్నారు. వాటిని డాక్టర్ సలహా లేకుండా వాడొద్దని, వృద్ధులకు బెడ్‌సోర్స్ లేదా ప్రెజర్ వల్ల చర్మం నలిగిపోయి పుండ్లు ఏర్పడతాయని, ఈ నేపధ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ ఆరోగ్య సభకు సంస్థ సభ్యులు సాయిరాం కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ ఆరోగ్య సభలో అవగాహన సంస్థ సీనియర్ సభ్యులు ఫణీంద్ర కుమార్, తిరుమలరావు, స్పోర్ట్స్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

BAPATLA ENGINEERING COLLEGE
BAPATLA-522102, BAPATLA DISTRICT, A.P.

APPGCET-2024 SPOT ADMISSIONS

APPGCET Spot Admissions will be held on 17.10.2024. Eligible candidates who have not taken admission so far in any institution can approach the Principal with all original certificates and prescribed fee. The spot admissions will be made as per the guidelines of the Convener.

BAPATLA, Date : 14-10-2024 Sd/- SECRETARY, BAPATLA EDUCATION SOCIETY.

రంగానాయక్ మృతి బాధాకరం

విశాలాంధ్ర- విజయపురి సౌత్ : మాచర్ల మండలం అచ్చమ్మకుంట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు రమావత్ రంగా నాయక్ గుండె పోటుతో మృతి చెందారు. ఆ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారు నాయక్ సోమవారం రంగా నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ రంగానాయక్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరం అన్నారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవ్లా నాయక్, ఆర్.చిన్నా నాయక్, లక్ష్మయ్య, ఆర్. బాలు, ఆర్.దేవ్లా నాయక్, రాంసింగ్, బి.దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురిని వరించిన మద్యం షాపులు

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ సహా గ్రామీణ మండలంలో ఆరు మద్యం దుకాణాలు ఉన్నాయి. వాటికి గాను 115 మంది దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం ప్రభుత్వం నిర్వహించిన లాటరీ పద్ధతిలో ఆ ఆరు దుకాణాలు ఆరుగురిని వరించాయి. వాటిలో దుకాణం నంబరు 37 యామర్తి శైలేంద్ర, 38 సంకురాత్రి శ్రీనివాసరావు, 39 ప్రదీప్ రెడ్డి, 40 తోట వెంకట్రామయ్య, 92 అంకారావు, 93 కోటేశ్వరరావు దక్కించుకున్నారు. ఈ నెల 16 నుంచి కొత్తగా ఏర్పాటయ్యే ఈ దుకాణాల ద్వారా మద్యం అమ్మకాలు జరుగనున్నాయి.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : బస్సు ఆటోని ఢీ కొట్టిన ఘటనలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని అయ్యప్పస్వామి గుడి వద్ద ప్రమాదం సంభవించింది. ఆదివారం అర్ధరాత్రి 1.15 గంట ప్రాంతంలో అయ్యప్ప నగర్ వద్ద ఎన్‌హెచ్ 167ఏ హైదరాబాద్ వైపు వెళ్తున్న సూపర్ లగ్జరీ కందుకూరు డీపోకి చెందిన ఆర్టీసీ బస్సు, (ఏపీ 39యు 1090) గల ఆటోను అయ్యప్ప నగర్ వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా ఆటోను వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో ఆటోలో ప్రయాణికులు ఎవరు లేరని పట్టణ ఎస్ఐ మోహన్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాలలో భూమి పూజ

విశాలాంధ్ర-రెంటచింతల: అంతర్గత రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఏఈ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పల్లెపండుగ కార్యక్రమం రెండు గ్రామాలలో నిర్వహించారు. మల్లవరంలో రూ.10 లక్షలు, జెట్టిపా లెంలో రూ. 20 లక్షల ఉపాధి నిధులతో నిర్మించనున్న సిమెంటు రహదారులకు భూమిపూజ చేపట్టారు. జయచంద్రకుమార్, మున్నా ప్రభురాజు, గొట్టం శ్రీనివాసరెడ్డి, మల్లయ్య, బాలయ్య పాల్గొన్నారు.

కాలనీలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-రెంటచింతల: గిరిజన కాలనీలో సోమవారం వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు వీహెచ్వీ వైద్యులు తెలిపారు. 15 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో కాలనీవాసులు తీసుకోవాల్సినజాగ్రత్తలు వెల్లడించారు.

గ్రామ స్వరాజ్య సాకారానికి చంద్రబాబు, పవన్ కృషి

విశాలాంధ్ర-ఈపూరు : జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరితపిస్తున్నారని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు అన్నారు. పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని బోడిశంభుని వారిపాలెంలో నిర్వహించిన పల్లె పండగకు వారు హాజరయ్యారు. గ్రామ సభలో చేసిన తీర్మానం మేరకు రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులతో అంతర్గత సీసీ రహదారులు, డ్రైనేజీలు, మినీ గోకులం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ వైకాపా హయాంలో కనీసం మాడిపోయిన బల్బులు మార్చలేదని, స్థానిక సంస్థల నిధులు రూ.12 వేల కోట్లు దారి మళ్లించి దోచుకున్నారని విమర్శించారు. అలాంటి పరిస్థితుల నుంచి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు విడుదల చేశారన్నారు. ఉపాధి హామీ నిధులు కూడా 35వేల కోట్లకు పైగా దోచుకున్న దొంగల ముఠా వైకాపా ప్రభుత్వమని, అంత అవినీతి జరిగింది కాబట్టే ఏ గ్రామంలో కూడా అభివృద్ధి జరగలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ పల్లె పండుగ సందర్భంగా సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన బోడిశంభునివారిపాలెంలో మౌలికవసతుల కల్పనకు గ్రామ పెద్దలంతా ఐక్యంగా ముందుకు వచ్చారని అభినందించారు. గ్రామంలో లోఓల్టేజీ సమస్య ఉందని, మాడిపోయిన బల్బులు వేయలేదని, సీసీ డ్రైన్లు లేవన్నారు. వీటన్నింటిని ఎమ్మెల్యే జీవీ పూర్తి చేస్తారన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టణంలో కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర-వినుకొండ: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా రాబోయే నాలుగు రోజులు పట్టణంలో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ ముందస్తు చర్యలు చేపట్టారు. సుభాష్ చంద్రబోస్ పెద్ద మసీద్ వెనకాల కొట్నాల్సా బజార్లోని కాలువలు సిల్ట్‌తో నిండి ఉండడాన్ని గమనించి పారిశుధ్య కార్మికులను కాలువ పూడిక తీయడానికి పురమాయించారు. అనంతరం అక్కడి ప్రజానీకాన్ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాడైన సీసీ రోడ్లను పరిశీలించి త్వరలో మరమ్మతు పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని మురుగు కాలువలు రెగ్యులర్గా డీసిల్టేషన్ చేయిస్తూ డ్రైన్ల నిర్వహణ చేయించి ప్రజలకు ఇక్కట్లు లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షసూచన ఉన్న నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కరెంటు పోల్స్, విద్యుత్ తీగలు తగలకుండా చూసుకోవాలని, విద్యుత్ వాహకాలకు పిల్లలను దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

డిపాజిటర్లకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: బ్యాంకు నిర్వహణకు అవసరమైన ఉద్యోగులను ఎంపిక చేసిన యాజమాన్యమే వారు చేసిన తప్పిదాలకు, అక్రమాలకు కూడా బాధ్యత వహించాలని, ఐసీఐసీఐ బ్యాంకు డిపాజిటర్లకు సత్వర న్యాయం చేయాలని, నమ్మకంతో వారు దాచుకున్న డబ్బు బంగారం తిరిగి ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి చిలకలూరిపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఎం.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ ఐసీఐసీఐ బ్రాంచ్‌లు మూడింటిలో జరిగిన అక్రమాల్లో మేనేజర్‌గా ఒకే వ్యక్తి ఉన్నాడని, అంటే పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకోవడానికి కొన్ని సంవత్సరాల కాలం పట్టి ఉంటుందని అన్నారు. ఒక్కొక్క బ్రాంచ్‌లో ఉద్యోగులు రెండు నుంచి మూడు సంవత్సరాలు పనిచేస్తారని అంటే సుమారు 5 సంవత్సరాల నుండి అక్రమాలు జరుగుతుంటే యాజమాన్యం నిద్ర పోతుందా లేక నిద్ర పోతున్నట్టు నటించిందా అని ప్రశ్నించారు. ఇంత పెద్ద కుంభకోణం జరిగి పెద్ద సంఖ్యలో డిపాజిటర్లు ఆందోళన చెందుతుంటే బ్యాంకు యాజమాన్యం, ఉన్నతాధికారులు సంబంధిత బ్రాంచిలకు వచ్చి డిపాజిటర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి ఎలాంటి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి, వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. సిఐడి విభాగం నిష్పాక్షిక, లోతైన విచారణ జరిపి దోషులను గుర్తించి శిక్షిస్తుందని, కానీ డిపాజిటర్లకు న్యాయం చేయవలసిన బాధ్యత యాజమాన్యానిదే అన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పెదకూరపాడు: పల్లె పండుగలో భాగంగా 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల రమేష్ , సర్పంచి గుడిపాడు చిన్నరాజు, బెల్లకొండ రాంగోపాలరావు, ప్రసాద్, పాటిబండ్ల బాలయ్య, షేక్ ముంతాజు, మకర సాగర్, నెల్లూరు మల్లికార్జునరావు, కంచర్ల సుధాకర్, గంగినేని లీలావతి పాల్గొన్నారు.

నేటి నుంచి పల్లె పండుగ.. పంచాయతీ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రభుత్వం చేపట్టిన పల్లె పండగ..పంచాయతీ వారోత్సవాలు మంగళవారం నుంచి గ్రామీణ మండలంలో ప్రారంభం కానున్నాయి. దీనిలో భాగంగానే తొలి రోజు కేసానపల్లి, తక్కెళ్ళపాడు గ్రామాల్లో జరిగే సభలకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరు కానున్నారు. ఆ తర్వాత రోజు వారీ షెడ్యూల్ ప్రకారం సంబంధిత గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఓ మల్లికార్జునరావు తెలిపారు. నగర పంచాయతీ మినహా మిగతా 14 గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, మినీ గోకులాలు నిర్మించనున్నారు. వాటికి గాను ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల వివరాలిలావున్నాయి. అందులో సిమెంట్ రోడ్లకు శ్రీనివాసపురానికి రూ.5 లక్షలు, కాట్రపాడుకు రూ.10 లక్షలు, భట్రుపాలెంకు రూ.10 లక్షలు, కొత్తూరుకు రూ.10 లక్షలు, తంగెడకు రూ.15 లక్షలు, ముత్యాలంపాడుకు రూ.15 లక్షలు, సారంగపల్లి అగ్రహారా నికి రూ.15 లక్షలు, తక్కెళ్ళపాడుకు రూ.15 లక్షలు, పొందుగలకు రూ.15 లక్షలు, రామాపురానికి రూ.15 లక్షలు, శ్రీనగర్‌కు రూ.15 లక్షలు, గామాలపాడుకు రూ.15 లక్షలు, పెద గార్లపాడుకు రూ.15 లక్షలు, మాదినపాడుకు రూ.39 లక్షలు, కేసానపల్లికి రూ.45 లక్షల చొప్పున మంజూరయ్యాయి. అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో మినీ గోకులాల నిర్మాణానికి గాను 25 యూనిట్లు మంజూరయ్యాయి. ఒక్కో యూనిట్ రూ.2.30 లక్షల చొప్పున రూ 57.5 లక్షల మేరకు నిధులు వచ్చాయి. వాటితో గ్రామీణ మండలంలో చకా చకా అభివృద్ధి పనులకు నేతలు, అధి కారులు భూమి పూజ, శంఖుస్థాపన చేయనున్నారు.

విజయవంతంగా 'టుబాకో ఫ్రీ స్కూల్'

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో సోమవారం "టుబాకో ఫ్రీ స్కూల్" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవి నాయక్ మాట్లాడుతూ పొగాకు వాడకం ఎంతో హానికరమన్నారు. పొగాకు తాగినా, పీల్చినా, నమిలినా, క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని అన్నారు. విద్యార్థులు పాఠశాల, ఇంటి పరిసర ప్రాంతాలలో పొగాకు వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కలిగించి, చైతన్య పరచాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో పొగాకుకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులతో నినాదాలు చేయించి, ప్ల కార్డులు ప్రదర్శించారు.

ప్రారంభమైన 'పల్లె పండుగ'

విశాలాంధ్ర-రొంపిచర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లె పండుగ' కార్యక్రమాలు మండలంలో సోమవారం నుంచి ప్రారంభమైనాయి. మొదటి రోజున పరగటిచర్ల గ్రామంలో జరిగింది. పంచాయతీ రాజ్ ఎఇ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు. గ్రామంలో సైడ్ కాలువల నిర్మాణం, రోడ్ల నిర్మాణం ఈ పథకం కింద చేపడ్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ ఇజియస్ ఏపీఎం ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లు

విశాలాంధ్ర- నరసరావుపేట: గుంటూరు-విజయవాడ వెళ్లే ప్రయాణికులు తగిన బస్సులు లేకపోవడంతో బస్టాండ్‌లో గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. గుంటూరు వైపు వెళ్లే బస్సులు రాగానే జోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బస్సుల వెంట పరిగెత్తి సీట్లు ఆపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వందల మంది ప్రయాణికులు బస్టాండ్‌లో పడి కాపులు కాస్తున్న ఆర్టీసీ అధికారులు తమకేమీ పట్టనట్లు వివరిస్తున్నారు. దసరా పండుగ అనంతరం ఊళ్ళకి వెళ్లే విద్యార్థులు, మహిళలు, వృద్ధులు వర్షంలో బస్సుల కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులకు ఇబ్బందులను పట్టించుకోవటం లేదు.

శివయ్య సేవలో ఇంటెలిజెన్స్ ఐజీ

విశాలాంధ్ర-పెదకాకాని: రాష్ట్ర ఇంటిలిజెన్స్ ఐ.జి. పి.హెచ్.డి. రామకృష్ణ దేవస్థానానికి విచ్చేశారు. ఆలయ ఉపకమీషనర్ గోగినేని లీలాకుమార్ సాదర స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలలో ఇంటిలిజెన్స్ ఐ.జి. పాల్గొన్నారు. అనంతరం ఆయనను సత్కరించి శ్రీస్వామి వారి చిత్రపటము, ప్రసాదాలను అందజేశారు.

CHANGE OF NAME

I SUDHA RANI GADE (OLD NAME), W/O ANJI REDDY GADE, residence of H. No:3-138, MACHERLA MANDAL, AMMANI JAMMALA MADAKA (village), Palnadu, AP, PIN-522426. I HAVE CHANGED MY NAME SUDHA RANI, EVURI, W/O ANJI REDDY GADE. HEREAFTER MY NAME IS SUDHA RANI. EVURI (NEW NAME) W/O ANJI REDDY. GADE

సీసీ రహదారులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-తాడికొండ: ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం కంతేరు, పొన్నెకల్లు, దామరపల్లి, ఫణిదం గ్రామాలలో స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ సీసీ రహదా రులకు శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ నిధులు రూ.75 లక్షలతో సీసీ రహదారులను నిర్మించనున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తలసిల ప్రసన్న, గుంటుపల్లి మధుసూదన్ రావు, నెల్లూరు కాంతారావు, తోకల వెంకటేశ్వర్లు, షేక్ కరిముల్లా, తాటి తులసిరామ్, పిట్టకవి శ్రీనివాసచార్యులు, చల్ల వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు బేతపూడి విజయ్ శేఖర్, సర్పంచులు నూక తోటి మేరెమ్మ, కర్నాటి బాల కోటేశ్వరరావు, ఎంపీడీవో సమతా వాణి, ఏపీవో కిరణ్మయి గ్రామస్తులు పాల్గొన్నారు.

12న జీ తెలుగులో ప్రతిష్ఠాత్మక కుటుంబం అవార్డ్స్ 2024

విశాలాంధ్ర/గుంటూరు: ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం మరింత వైభవంగా జరిగింది. జీ తెలుగు తారలు, టాలీవుడ్ ప్రముఖులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 12వ తేది సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. టాలీవుడ్ ప్రముఖులు, బుల్లితెర నటీనటులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 1 కార్యక్రమానికి ఎనర్జిటిక్ జోడీ రవి-లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించారన్నారు. జీ తెలుగు సీరియల్స్ కుటుంబాలన్నీ కలగలసి ఊరేగింపుతో ఘనంగా మొదలైన కార్యక్రమం అద్భుత ప్రదర్శనలు, అనుభవాలు, భావోద్వేగాల సమాహారంగా సాగుతుందన్నారు. ఈ వేడుకకు మెగాబ్రదర్ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై జీ తెలుగుతో తన అనుబంధాన్ని పంచుకున్నారన్నారు. యాక్షన్ ప్రియుల కోసం ల్యాస్లో గగన్ రౌడీలతో చేసే ఫైట్ సీక్వెన్స్ ఆసక్తికరంగా సాగుతుందన్నారు.

ఈవీఎం ఎన్నికలను బహిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశంలో ఈవీఎం ఎన్నికలను బహిష్కరించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈవీఎంలపై అన్ని రాజకీయ పార్టీలు ఒక వేదికపైకి రావాలని, కార్పొరేట్ మాఫియా ఉన్నంతవరకు ఈవీఎందే గెలుపని ఆరోపించారు. గతంలో ఒక కార్పొరేట్ రాజకీయ వ్యాపార పార్టీ ఈవీఎం కుట్రను వాడుకుందని, నేడు మోదీ ప్రభుత్వం ఈవీఎంలను వాడుకుంటుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం కూడా ఈవీఎం కుట్రలో భాగమేనని ఆరోపించారు. ఒకప్పుడు ప్రజల నాడిని బట్టి ముందుగానే విశ్లేషకులు గెలుపోటములు చెప్పగలిగేవారని, నేడు పోటీలో ఉంటున్న అన్ని కార్పొరేట్ రాజకీయ పార్టీలు ఓటర్లను ఓటుకు నోటుకు బానిసలుగా మార్చి ఈవీఎంలను నిర్దిష్ట రాజకీయ పార్టీ కనుసైగలతో ఆపరేట్ చేసే పార్టీ మాత్రమే విజయం సాధించే విధంగా అంతర్జాతీయ కార్పొరేట్స్ సాంకేతిక ప్రోగ్రామ్ డిజైన్ చేస్తారన్నారు. ఎన్నికల విజయాలను ప్రకటించిన తదుపరి ఓటర్లు అమ్ముడు పోయారనే నెపం తో వారి సొంత కార్పొరేట్ మీడియాల్లో బారిగా వార్తలు రాయించటమే ఈ కుట్రలో ప్రధాన భాగమన్నారు. కార్పొరేట్ వ్యాపార రాజకీయ పార్టీల్లో అంతర్జాతీయ కార్పొరేట్ ఆశీస్సులు ఉన్న వారు మాత్రమే భారత్‌లో గెలిచే అవకాశాలు ఉంటున్నాయని, ఓటర్లను నమ్ముకుంటే గెలుపు సాధ్యం కాదని, ఓటుకు నోటు ముసుగులో ఈవీఎం కుంభకోణాన్నే నమ్ముకుని భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ భారత రాజకీయాలుగా నేడు నడుస్తున్నాయని ఆయన ఆరోపించారు.

ఫిర్యాదులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి : డీఆర్వో

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అందించిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించిన ఫిర్యాదులను జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, సమగ్ర శిక్ష అడిషనల్ కో-ఆర్డినేటర్ విజయలక్ష్మి, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు ఫిర్యాదులను స్వీకరించారు. అందిన 80 దరఖాస్తులను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని ఆమె అధికారులను కోరారు. పెండింగ్ కోర్టు కేసుల పై డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి సమీక్షిస్తూ ఆర్థిక అంశాలతో కూడిన 59 కేసులు, ఆర్థికేతర అంశాలకు సంబంధించి 12 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ముందుగా ఆర్థికేతర అంశాలపై కోర్టుల్లో ఉన్న కేసులకు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే ఆర్థిక అంశాలతో కూడిన వాటికి సంబంధించి నిధులు కేటాయింపుకు చర్యలు గైకొని కౌంటర్ దాఖలు చేయుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిఎస్ఓ కోమలి పద్మ, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ లక్ష్మీ, డిఈఓ శైలజ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, సిపిఓ శేషశ్రీ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లోకేష్ స్ఫూర్తితో కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-మంగళగిరి : శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై, రాఘవరపు వసుంధర సోదరులు కొట్టి వాయునందనరావు, కొట్టి రామానుజరావు, రామ్ కొట్టి (అమెరికా)వారి సంయుక్త సహకారంతో మంగళగిరిలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం గాలి గోపురం ఎదురు వీధిలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంను ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ జ్యోతి ప్రజ్వలన చేసి కంతమనేని శకుంతల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మంగళగిరి పట్టణ సిఐడి. వినోద్ కుమార్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ కందుల నాగార్జున సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంతమనేని శకుంతల మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందిస్తున్న శంకర్ చెన్నై ఫౌండేషన్, వైద్య బృందాన్ని, రాఘవరపు వసుంధర సోదరులను ఈ సందర్భంగా అభినందించారు. 14వ తేది నుంచి అక్టోబర్ 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న వైద్య శిబిరంను మంగళగిరి నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నిర్వాహకులు గోవాడ దుర్గారావు మాట్లాడుతూ 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు కంటి ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. చికిత్సకు ఎటువంటి నగదు చెల్లించనవసరం లేదన్నారు. చికిత్సకు వచ్చేవారు తప్పనిసరిగా ఫోన్ నెంబర్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకురావలని చెప్పారు. 9440853184,9908439999, 9346943099 నెంబర్లకు సంప్రదించవలెనన్నారు. ఈ కార్యక్రమంలో గోవాడ దుర్గారావు, వాకా మాధవరావు గౌడ్, అన్నం నాగబాబు, పందేటి తిరుపతయ్య, జొన్నాదుల బాలకృష్ణ, మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ షష్టి, ఆలేటి నాగలక్ష్మి, తిరుమలశెట్టి హనుమంతరావు, జొన్నాదుల వెంకట రామాంజనేయులు, నక్కబాలకోట, మల్లేశ్వరరావు, సారమేకల గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట : రావిపాడు, లింగంగుంట్ల, అల్లూరివారిపాలెం, ఇక్కుర్రు గ్రామాల్లో 'పల్లె పండుగ' వారోత్సవాల్లో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సోమవారం పాల్గొని పలు అభివృద్ధి పథకాలకు శంకు స్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ పల్లెల అభివృద్ధికి బాటలు వేస్తామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 'పల్లె పండుగ' వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తోందని, గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 30వేల పనులకు సుమారు 4500 కోట్లతో అభివృద్ధి పనులుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో ఒక అభివృద్ధి పని జరగలేదని, జగన్ పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని ఆయన వెల్లడించారు. వైసిపి ప్రభుత్వ హయంలో గ్రామాల్లో ఎక్కడా నయా పైసా అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల కోటేశ్వరరావు, బందారుపల్లి విశ్వేశ్వరరావు, నియోజకవర్గ కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

దీపావళి సందర్భంగా డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ అంతర్జాతీయ షిప్మెంట్లపై 50 శాతం వరకు తగ్గింపు

విశాలాంధ్ర - గుంటూరు : డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ అంతర్జాతీయ, డొమెస్టిక్ అవుట్‌బౌండ్ షిప్మెంట్లపైడిస్కౌంట్లను అందించడం ద్వారా దీపావళిపండుగ ఉత్సాహాన్ని పెంచుతోందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 02, 2024 వరకు ఉన్న ఈ పరిమిత-కాలంఆఫర్, కస్టమర్లు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వారి ప్రియమైన వారితో పండుగ శుభాకాంక్షలు మరియు బహుమతులను పంపించ డానికి సహాయపడుతుందన్నారు. స్టోర్‌లో ఆఫర్ పొందాలనిఎంచుకున్న కస్టమర్లు తమ షిప్ మెంట్ బుక్ చేసేటప్పుడు 'దివాలి50' ప్రోమో కోడ్ ను ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. కస్టమర్లు 3 కిలోలనుండి 25 కిలోల మధ్య బరువున్న ఇంటర్నేషనల్ షిప్మెంట్లపై 50 శాతం 2 కిలోల నుండి10 కిలోల మధ్య బరువున్న డొమెస్టిక్ షిప్మెంట్లపై40 శాతం డిస్కౌంట్అందిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 650 డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ సర్వీస్ పాయింట్లలో ఈ ఆఫర్ అందుబాటులోఉందన్నారు. డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ జునేజా మాట్లాడుతూ, "దీపావళి పండుగను జరుపుకోవడానికి తక్కువ రేట్ల ద్వారా విలువను డెలివరీ చేసేటప్పుడు మా కస్టమర్లకు ఆఫర్ ను అందించడానికి మేము గర్విస్తున్నామన్నారు. ఇటీవల ముగిసిన మెగా బ్లాక్‌బస్టర్ సేల్ సమయంలో ఆర్డర్‌లలో 226 శాతం పెరుగుదలతో, మీషోలో మామార్త్ అసాధారణమైన వృద్ధిని సాధించిందన్నారు. మామార్త్ రైస్ ఫేస్ వాష్, మామార్త్ విటమిన్ సి డైలీ గ్లో ఫేస్ క్రీమ్ మామార్త్ ఆనియన్ షాంపూ వంటి ప్రసిద్ధ ఉత్పత్తుల ద్వారా మా ఆఫర్‌ల యొక్క బలమైన ఆకర్షణను ప్రదర్శించడం ద్వారా ఈ డిమాండ్ పెరిగిందన్నారు.

ఇసుక రీచ్‌లు ప్రారంభించాలి: సీపీఐ

విశాలాంధ్ర-పెదకూరపాడు: నియోజవర్గ పరిధిలోని ఇసుక రీచ్‌లను పున: ప్రారంభించాలని సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు కోరారు. పెదకూరపాడులో ప్రజా వేదిక సమస్యలో భాగంగా స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌కు వినత పత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే స్పందించి భవన కార్మికులు ఇబ్బంది పడకుండా ఇసుక రీచ్‌లను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన కార్మికుల సంఘం నాయకులు మాదినేని సుధాకర్, నాగేశ్వరరావు, కరీముల్లా, పున్నారావు, వెంకటేశ్వరరావు ఉన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఉన్న ప్రాంతాల్లో ఓవర్ ఫ్లో వలన ప్రజలకు ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ ఆనందపేట, గోరంట్ల ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి లైన్లు, పారిశుధ్య పనులను ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఆనందపేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఓవర్ ఫ్లో వలన మురుగు నిలిచిన ప్రాంతాలను పరిశీలించి, తక్షణం నీటిని బెయిల్ అవుట్ చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఈఈలు కోటేశ్వరరావు, శ్రీనివాస్, ఏసిపి ఫజులూర్ రెహ్మాన్, డిఈఈ సతీష్, ఎంహెచ్ఓ రాంబాబు, ఆర్.ఓ. రవి కిరణ్ రెడ్డి, కార్పొరేటర్ ఆబిద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ఓబులేశునిపల్లె, రాజానగర్ గ్రామ పంచాయతీల్లో సోమవారం సిసి రోడ్ల నిర్మాణాలకు దుర్గి మండల పరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీత సాయి శంకర్, మండల పార్టీ కన్వీనర్ డి.జానకి రామయ్య శంకు స్థాపన చేశారు. ఓబులేసునీ పల్లె 15.00 లక్షలు, రాజానగర్, గజాపురం 20.00లక్షలు మొత్తం 35.00లక్షల రూపాయలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రైయిన్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ గ్రామ పంచాయతీలో "పల్లె-పండుగ"కార్యక్రమంలో భాగంగా సోమవారం సిసి రోడ్డుకి శంకు స్థాపన చేశారు. దుర్గి మండల ఏఓ శివప్రసాద్, గ్రామ పెద్దలు మహేష్, బుజ్జి, రాజా నగర్ సర్పంచి జక్కా రమేష్, ఏఈపీఆర్ హనుమంతరావు, ఏపీఓ గంగనబోయిన. చిన్న వెంకటేశ్వర్లు, ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.

నగరంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యాన్ని అందించడానికి 90 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపడుతున్నామని, డ్రైవ్ పర్యవేక్షణకు శానిటరీ డివిజన్ల వారీగా సీనియర్ అధికారులకు పర్యవేక్షణ విధులు కేటాయించామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పై విభాగాధిపతులు, డిప్యూటీ కమిషనర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకున్న యరపతినేని

విశాలాంధ్ర-దాచేపల్లి: దసరా ఉత్సవాల్లో భాగంగా దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బొడ్రాయి కూడలి ప్రాంతంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని సోమవారం రాత్రి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దర్శించుకున్నారు. దాచేపల్లి పూర్వ పంచాయతీ మాజీ సర్పంచి, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగెళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 24వ వార్షిక శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. దాంతో ఎమ్మెల్యే యరపతినేని హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను కమిటీ నిర్వాహకులు తంగెళ్ళ శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. అనంతరం భారీ ఊరేగింపుతో పాటు విద్యుద్దీపాలతో అమ్మవారిని ఊరేగింపుగా పొందుగల తీసుకెళ్ళి భక్తి శ్రద్ధలతో కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు. మధ్యాహ్నం భారీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, అమ్మవారి భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భారత ప్రభుత్వ నోటరీగా చిట్టిబాబు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: భారత ప్రభుత్వ నోటరీగా దాసరి చిట్టిబాబు తిరిగి నియమితులయ్యారు. గత ఐదేళ్లుగా ఆయన నోటరీగా ఉన్న విషయం విదితమే. వీరి పనితీరును పరిగణలోకి తీసుకుని భారత ప్రభుత్వం మరో ఐదేళ్లపాటు ఆయనని నియమించింది. వీరు 2029 అక్టోబర్ వరకు నోటరీగా వుంటారు. చిట్టిబాబు గతంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పనిచేసారు. ప్రస్తుతం పలు బ్యాంకులకు న్యాయ సలహాదారునిగా పనిచేస్తున్నారు. వీరిని భారత ప్రభుత్వం నోటరీగా తిరిగి నియమించడం పట్ల పలువురు స్థానిక న్యాయవాదులు అభినందించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ పేదలకు న్యాయ సహాయం అందించటంతో పాటు నోటరీగా సేవలను అందించే అవకాశం రావడం అదృష్టం అన్నారు.

ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని చినకంచర్ల, పిచికలపాలెం గ్రామ పంచాయతీలలో సోమవారం పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రెండు గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించే సిమెంటు రోడ్లు, సైడు కాల్వల పనులు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పూరేటి నాగేశ్వరరావు, గణపర్తి చిన వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పేరుమీన శీతారామయ్య, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర స్వామి, ఏపీవో కటారపు రామారావు, నాయకులు పూరేటి వెంకట్రావు, వడ్లమూడి శ్రీనివాసరావు, తిరువీది ఆంజనేయులు, మాజి సర్పంచ్ పొందూరి రామ చంద్రబాబు, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు త్వరగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో ప్రజా దర్బార్‌ను ఏర్పాటు చేసి పరిష్కరించే దిశగా ఈ ప్రజా దర్బార్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. సమస్యలు ఉన్నట్లయితే నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమళ్ళ రమేష్, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, సర్పంచ్ గుడిపూడి రాజు, తాసిల్దార్ దానియేలు ఎంపీడీఓ కె.రామకృష్ణ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే 'ప్రజా దర్బార్': జీవీ



విశాలాంధ్ర-ఈపూరు : ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఎన్నుకున్న ఈ ప్రభుత్వం మనది, పని చేసేది మనకోసమేనన్న నమ్మకం మరింత పెంచడంకోసమే ప్రజాదర్బార్ ప్రారంభించారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే జీవీ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకున్న జీవీ వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మనది, ఎమ్మెల్యే మనవాడు అన్న నమ్మకం రెట్టింపు చేసేలా ప్రజాదర్బార్‌కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి సోమవారం ఒక మండల కేంద్రంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వెంటనే అయిపోయే వాటిని అక్కడికక్కడే పరిష్కారం చేస్తానని, మిగిలినవి నిర్దిష్ట సమయంలోగా పరిష్కరిస్తామని తెలిపారు. పంచాయతీ, రెవిన్యూ, పోలీస్ లాంటివి ఇక్కడిక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు. కొందరు పింఛన్లు, ఇళ్ల స్థలాలు, అడుగుతున్నారని, గత ప్రభుత్వంలో ఇళ్ల బిల్లులు రాక కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి తప్పకుండా పింఛన్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని, కానీ కొంత సమయం పడుతుందన్నారు. జగన్‌రెడ్డి రూ.14 లక్షల అప్పులు రాష్ట్రం నెత్తిన పెట్టి పోయారని, అయినా రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలు చేశారన్నారు. ఏదేమైనా గ్రామాల్లో 3 సెంట్ల స్థలం ఇచ్చి ఎన్టీఆర్ కాలనీలు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ఊరిలో మురుగు కాల్వల్లో పూడిక తీయించి దోమల మందు పిచికారీ చేయిస్తామని, వర్షాలకు అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నెస్పీ కాల్వలు మరమ్మతులకు రూ.50 లక్షల నిధులు ఇచ్చిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక, ధన్యవాదాలు చెప్పారు. అలానే ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతీ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, ఎన్డీఏ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలకు మహర్దశ: వీరాంజనేయులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలు, పల్లెలు నూతన కార్యక్రమాలతో కళకళలాడబోతున్నాయని అఖిల భారత పంచాయితీ పరిషత్ (న్యూఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయితీ పరిషత్ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 5 సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి లేకుండా కూనారిల్లిపోయిన పంచాయితీరాజ్ వ్యవస్థను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గాడినపెట్టబోతున్నారన్నారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రివర్యులు అనునిత్యం సమీక్షలు చేసి కొత్తకొత్త పందాలో పయనిస్తున్నారని, జాతి పిత మహాత్మ గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేస్తున్నారని స్పష్టంచేశారు. ఆమన పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే శాఖపైనే పట్టు సాధిస్తున్నారని, ఒకేసారి 13,326 గ్రామ పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించిన వరల్డ్ రికార్డు సాధించినట్లు ఆయన తెలిపారు. పల్లె పండుగ పేరుతో వారు రోజులు పాటు కార్యక్రమాలు జరగనున్నా యని, దాదాపు రూ.4500 కోట్ల వ్యయంతో 30 వేల పను లను మొదలుపెట్టేందుకు ఈ పల్లె పండుగ కార్యక్రమాన్ని రూపొందించినట్లు పవన్ కళ్యాణ్ వివరించినట్లు చెప్పారు.

శివారెడ్డిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అత్యవసర విభాగంలో ఎక్సరే టెక్నీషియన్ శివారెడ్డిపై చర్యలు తీసుకోకపోతే కఠిన నిర్ణయాలు తీసుకుంటామంటూ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సింగ్ యూనియన్లు హెచ్చరించాయి. స్పిరిట్ వ్యర్థం చెయ్యొద్దన్నందుకు శివారెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడారని వారు దుయ్యబట్టారు. నర్సింగ్ స్టాఫ్‌పై దుర్భాషలాడిన ఘటనపై జీజీహెచ్ సూపరింటెండెంట్ ఆరుగురు సభ్యులతో కూడిన విచారణ కమిటీ సోమవారం ఏర్పాటు చేశారు. అయితే ఈ ఘటన జరిగినపుడు విధుల్లో ఉండి కూడా ఘటనా స్థలానికి వెళ్ళకుండా నిర్లక్ష్యం వహించిన గ్రేడ్-2 అధికారిని ఈ కమిటీలో విచారణ అధికారిగా నియమించడంపై నర్సింగ్ స్టాఫ్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆమెను విచారణ కమిటీ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ ఉమాజ్యోతి, డాక్టర్ గోవింద్ నాయక్, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ సతీష్, నర్సింగ్ సూపరిం టెండెంట్ (గ్రేడ్-1) గంగమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ (గ్రేడ్-2)కిరణ్మయి, ఆవుల విజయ కుమారిలను విచారణ కమిటీ సభ్యులుగా సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ నియమించారు.

ఆశ్రమంలో కన్నా, ఆలపాటి పూజలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో సోమవారం సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ, గుంటూరు కృష్ణ జిల్లాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో ఆశ్రమంలోకి స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం పూలమాలలతో వేద ఆశీర్వాదములు అందించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, మాజీ మునిసిపల్ చైర్మన్ యల్లినేడి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌కు 12 మంది ఎంపిక



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లాకు చెందిన 12 మంది క్రీడాకారులు ఈ నెల 17 నుంచి 19 వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణాది రాష్ట్రాల అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు సంఘం కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా చైర్మన్ జీ శేషయ్య, ఏఐసీసీ కార్యదర్శి జి.ఉషారాణిలు అభినందించారు. షేక్.రోషన్, ఎం.కిషోర్, బి.నాగ విహారిక, జి.భావన, షేక్.హమీద్, రూపులిక పాత్ర, ఎండీ ఆసియా, విశోభిత, పి.వెంకట సాయి, చేతనశ్రీలు దక్షిణాది రాష్ట్రాల అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.

మల్టీ డే మ్యాచ్‌కు పవన్ సాయి ఎంపిక

విశాలాంధ్ర-మంగళగిరి: బెంగళూరులో జరిగే ఏసీఏ అండర్ 25 మెన్ మల్టీ డే మ్యాచ్‌లకు మంగళగిరి పట్టణానికి చెందిన కడియం పవన్ సాయి రాహుల్‌ను సోమవారం ఎంపిక చేసినట్లు ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు. అక్టోబర్ 17 నుండి ప్రారంభమవుతాయని, బెంగళూరులో రామచంద్రరావు ట్రోఫీలో ఆడేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు ఎంపిక చేశారు. పలువురు ప్రముఖులు ఎంపికైనందుకు అభినందనలు తెలియజేశారు.

ఈవోపీఆర్ అండ్ ఆర్డీగా రవికుమార్

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: నూతన ఈఓపీఆర్ అండ్ ఆర్డీగా జి.రవి కుమార్ సోమవారం ప్రత్తిపాడులో బాధ్యతలు తీసుకున్నారు. గతంలో నూజెండ్లలో పనిచేశారు.

దేవాలయాల్లో విశ్వబ్రాహ్మణులకు ఒక నామినేటెడ్ పోస్ట్

కేటాయించేలా చట్టం చేయాలి : పావులూరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్రంలోని ప్రతి హిందూ దేవాలయాల్లో ఖచ్చితంగా ఒక నామినేటెడ్ పోస్టును విశ్వబ్రాహ్మణులకు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక విశ్వబ్రాహ్మణ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం జరుగనున్న రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ మీటింగ్‌లో రాష్ట్రంలో ప్రతి దేవాలయంలో బ్రాహ్మణులకు రెండు నామినేటెడ్ పోస్ట్‌లు కేటాయించేలా చట్టం చేయాలని మంత్రి వర్గ తీర్మానం చేయనున్నది. దీనిని విశ్వబ్రాహ్మణ సంఘీయులుగా స్వాగతిస్తున్నామన్నారు. కానీ దేవాలయ నిర్మాణ కర్త స్థాపతి, దేవాలయ నిర్మాణంలో భాగస్వాములైన విశ్వబ్రాహ్మణులను విస్మరించడం తగదు అన్నారు. గతంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు దేవాలయాలలో ఒక నామినేట్ పోస్ట్ కేటాయిస్తూ జోఓ జారీ చేసిన సందర్భంగా ఎన్ని సార్లు విశ్వబ్రాహ్మణులకు కూడా ఒకటి కేటాయించేలా మంత్రి వర్గ తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెట్టి కారణంగా ఈ ఎన్నికలలో కూటమి పార్టీలకి రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు మద్దతుగా నిలబడి ప్రభుత్వం ఏర్పడటానికి కారణమయ్యారని తెలియజేసారు. ఈ దేశంలో మన చారిత్రక వారసత్వాన్ని లెక్కగట్టేది కేవలం దేవాలయాలను చూసిమాత్రమే అని అటువంటి దేవాలయంలో గర్భాలయ మూలమూర్తిని తయారు చేసే శిల్పి విశ్వబ్రాహ్మణులు, దేవాలయాన్ని నిర్మించేది విశ్వబ్రాహ్మణులు, స్వామి, అమ్మ వార్ల అలంకరణ కోసం మకరతోరణాది, స్వర్ణాభరణాలు చేసేది విశ్వబ్రాహ్మణులు, అదే దేవాలయ సింహద్వార, ధ్వజస్తంభ, ధారురధాన్ని చేసి జాతిలో దైవిక శక్తిని ప్రజ్వలించేచేసేది విశ్వబ్రాహ్మణులు, చివరికి అదే దేవాలయ రక్షణకు ఉక్కుతో కూడిన కటకటాల తయారు చేసేది విశ్వబ్రాహ్మణులు అటువంటి వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అంగలకుదురు సుశీల, రాష్ట్ర సెక్రటరీ కొలగాని నంద వీర ప్రసాద్, పెంట కిరణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి, బ్రహ్మముడి కోటేశ్వ రరావు, గుంటూరు నగర అధ్యక్షులు అత్తలూరు వీర బ్రహ్మాచార్యులు గుంటూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి కదిరి ఈశ్వర చారి, సాధికారదా కమిటీ టౌన్ అధ్యక్షులు జంపని నాగేశ్వరరావు, పార్లమెంటరీ కమిటీ సాధికార కమిటీ అధ్యక్షులు పామర్తి మోహన్ రావు విగ్రహ కమిటీ, ముంజం పల్లి నాగరాజ కుమారి, శివ కుమార్, హనుమంతు రావు, మేడూరి శివ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

డీహెచ్ఎల్ ఎక్స్‌ప్రెస్ అంతర్జాతీయ షిప్మెంట్లపై 50 శాతం వరకు తగ్గింపు

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ అంతర్జాతీయ, డొమెస్టిక్ అవుట్బౌండ్ షిప్మెంట్లపై డిస్కౌంట్లను అందించడంతో దీపావళిపండుగ ఉత్సాహాన్ని పెంచుతోందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 02, 2024 వరకు ఉన్న ఈ పరిమిత-కాల ఆఫర్, కస్టమర్లు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారి ప్రియమైనవారితో పండుగ శుభాకాంక్షలు, బహుమతులను పంపించడానికి సహాయపడుతుం దన్నారు. స్టోర్‌లో ఆఫర్ పొందాలని ఎంచుకున్న కస్టమర్లు తమ షిప్‌మెంట్ బుక్ చేసేటప్పుడు 'దివాలి50' ప్రోమో కోడ్‌ను ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. కస్టమర్లు 3 కిలోలనుండి 25 కిలోల మధ్య బరువున్న ఇంటర్నేషనల్ షిప్మెంట్లపై 50 శాతం, 2 కిలోల నుండి10 కిలోల మధ్య బరువున్న డొమెస్టిక్ షిప్మెంట్లపై40 శాతం డిస్కౌంట్ అందిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 650 డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ సర్వీస్ పాయింట్లలో ఈ ఆఫర్ అందుబాటులోఉందన్నారు. డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ జునేజా మాట్లాడుతూ, "దీపావళి పండుగను జరుపుకోవ డానికి తక్కువ రేట్లకు డెలివరీ, మా కస్టమర్లకు ఆఫర్‌ను అందించడానికి మేము గర్విస్తున్నామన్నారు. ఇటీవల ముగిసిన మెగా బ్లాక్‌బస్టర్ సేల్ సమయంలో ఆర్డర్‌లలో 226 శాతం పెరుగుదలతో, మీషోలో మామార్త్ అసాధారణమైన వృద్ధిని సాధించిందన్నారు. మామార్త్ రైస్ ఫేస్ వాష్, మామార్త్ విటమిన్ సి డైలీ గ్లో ఫేస్ క్రీమ్ మామార్త్ ఆనియన్ షాంపూ వంటి ప్రసిద్ధ ఉత్పత్తుల ద్వారా మా ఆఫర్‌ల యొక్క బలమైన ఆకర్షణను ప్రదర్శిం చడం ద్వారా ఈ డిమాండ్ పెరిగిందన్నారు.

మంగళ్‌దీప్ అగరుబత్తి 'ఫ్యూజన్'ను విడుదల

విశాలాంధ్ర-విజయవాడ: ప్రముఖ అగరుబత్తి బ్రాండ్‌లలో ఒకటైన ఐటీసీ మంగళ్‌దీప్ తమ తాజా శ్రేణి అగరుబత్తి మంగళ్‌దీప్ ఫ్యూజన్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ మ్యాచెస్ అండ్ అగరుబత్తి వ్యాపార విభాగం చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ మాట్లాడుతూ క్లాసిక్, ఆధునిక పరిమళాల వినూత్న మిశ్రమమైన ఈ అగరుబత్తి, తమ వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచడం లక్ష్యంగా చేసుకుందన్నారు. ఆధునికతను స్వీకరించి నప్పటికీ తమ ఆధ్యాత్మిక అభ్యాసాలను అనుసరిం చాలని కోరుకునే వారి కోసం మంగళదీప్ ఫ్యూజన్ రూపొందించబడిందన్నారు. ఈ వినూత్న ఉత్పత్తి శ్రేణి భారతీయ గృహాలలో సాంప్రదాయకంగా ఉపయోగించే సహజ పదార్థాలు సువాసనలను జాగ్రత్తగా ఎంపిక చేసి రూపుదిద్దబడిందని, ఇది అగరుబత్తి అనుభవాన్ని భక్తి కోసం ఆధునిక సుగంధ ప్రయాణంగా మార్చే లక్ష్యంతో ఉందన్నారు. మంగళదీప్ ఫ్యూజన్ అన్ని స్టోర్‌లతో పాటు ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉందని, త్వరలో ఇ-కామర్స్ స్టోర్‌ల లో అందుబాటులోకి రానుందని చెప్పారు.

పేదలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రంలో పౌష్టికాహార బాధిత పేద కుటుంబాలకు పౌష్టికాహారం సోమవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బాల భవన్ విద్యా విభాగం సభ్యులు ఎన్. అంతయ్య, మిల్కియర్, ప్రసన్న, జ్యోత్స్న మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో జీవించాలని కోరారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ ఎం.డి వసంత కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమన్నారు. నవజీవన్ బాల భవన్ నర్సింగ్ కోఆర్డినేటర్ వాసం సునీత, మద్దాల మాధురి, రిబ్కా, రమ్య, లలిత, రేవతి, రాజ్యలక్ష్మి, ఆషాజ్యోతి, పౌష్టికాహార లోప బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దక్షిణ భారత్‌లో 'డైపోల్ గ్రూపు' విస్తరణ

- విజయవాడలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు
- హైదరాబాద్, బెంగళూరులో ఇన్నోవేషన్ ల్యాబ్స్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : అస్ట్రేలియాలో 12 ఏళ్లుగా ఐటీ, కమ్యూనికేషన్స్, బ్రాడ్ కాస్టింగ్ రంగంలో సేవలందిస్తున్న డైపోల్ గ్రూపు భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించింది. విజయవాడలో నూతనంగా ఏర్పాటుచేసిన సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యువతకు, ముఖ్యంగా విజయవాడలో ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు డైపోల్ సామర్థ్యాన్ని వివరించారు. రాష్ట్రంలోని స్థానిక ప్రతిభ, నైపుణ్యం కలిగిన ఇంజనీరింగ్ విద్యార్థులను రిక్రూట్ చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన కంపెనీకి సూచించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ రవి నెక్కలపూడి రాబోయే 3-5 సంవత్సరాలలో, డిపోల్ గ్రూప్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దాదాపు 500ల మందికి పైగా అత్యంత నైపుణ్యం కలిగిన ఐటీ నిపుణులకు ఉపాధి, స్థానిక ఉద్యోగ కల్పన కల్పిస్తామన్నారు. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. సంస్థ ద్వారా నెట్‌వర్క్ సొల్యూషన్స్, సేవలు, డిజిటల్ ఇంజనీరింగ్ (కృత్రిమ మేధ AI సామర్థ్యాలు), అప్లికేషన్ ఇంటిగ్రేషన్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, అనలిటిక్స్ (డేటా) తదితర విభాగాలలో తమ సంస్థ సేవలందిస్తుందన్నారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ సాగర్ చాప్కే మాట్లాడుతూ మా టర్నోవర్‌లో సంవత్సరానికి సుమారు 25% పెరుగుదలను అంచనా వేస్తున్నామన్నారు. రాష్ట్రంలో వ్యూహాత్మక దృష్టితో ఐటీ విభాగంలో ముందు వరుసలో నిలవాలని నిర్ణయంతో ఉన్నామన్నారు. 2012 నుంచి డైపోల్ అస్ట్రేలియా కేంద్రంగా సేవలందిస్తుందని, వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు.

'పొట్టేల్' చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: అక్టోబర్ 25న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానున్న పొట్టేల్ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా చిత్ర యూనిట్ విజయవాడ నగరంలో సందడి చేసింది. ఈ సందర్భంగా బందరు రోడ్డులోని సోల్ ఆఫ్ సౌత్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరోయిన్ అనన్య నాగళ్ళ మాట్లాడుతూ ఇప్పటివరకు తాను చేసిన చిత్రాల కంటే భిన్నంగా ఈ చిత్రం ఉంటుందన్నారు. ఈ చిత్రానికి పొట్టేల్ అనే పేరు పెట్టడం వెనక చిత్రకథ ఎంతో ఆసక్తిగా ఉంటుందన్నారు. పొట్టేల్ చిత్రానికి సంబంధించి ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. పాటలు ప్రేక్షకులకును ఆకట్టుకునే విధంగా ఉన్నాయన్నారు. ఈ చిత్రంలో సీనియర్ నటుడు అజయ్ పాత్ర ప్రేక్షకులను కట్టిపడేసే విధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ చిత్రంలో అనేకమంది సీనియర్ నటులు నటిస్తున్నారని అక్టోబర్ 25న విడుదలయ్యే ఈ చిత్రాన్ని ప్రేక్షకులు కచ్చితంగా థియేటర్లలోనే చూడాలని ఆమె కోరారు. చిన్న చిత్రాన్ని విజయవంతం చేసి తమలాంటి వారిని ప్రోత్సహించాలని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం హీరో యువన్ కృష్ణ మాట్లాడుతూ దర్శకుడు సాహిత్ మొతుకూరి చెప్పిన కథ నచ్చి వెంటనే పొట్టేలు చిత్రంలో హీరోగా నటించడం జరిగిందన్నారు. తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుందని ఆయన తెలిపారు. అనంతరం నటుడు నోయల్ మాట్లాడుతూ ఈ చిత్రంలో తన క్యారెక్టర్ ప్రేక్షకులకు అమితంగా నచ్చుతుందని తెలిపారు. 25న ఈ చిత్రం విడుదల కానుందని ప్రేక్షకులు చిత్రాన్ని వీక్షించాలన్నారు. విలేకరుల సమావేశంలో చిత్ర సహనిర్మాత నిశాంక్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : భారీ వర్ష సూచనల నేపథ్యంలో నగరపాలక సంస్థ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది బ్లాక్ స్పాట్లను గుర్తించి ముందుగానే డీసిల్టింగ్ ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. 8వ డివిజన్ సిద్ధార్థ నగర్‌లో కమిషనర్ సోమవారం పర్యటించి అక్కడ నుంచి జోనల్ కమిషనర్లు, శాఖాధిపతులు, సచివాలయం సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షం సూచనలున్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రతి సచివాలయం పరిధిలోని ప్రజలందరికీ సమాచారాన్ని చేరవేయటంతో పాటు ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న చాకింగ్ పాయింట్లను గుర్తించి వెంటనే అక్కడున్న ప్లాస్టిక్‌ను, ఫ్లోటింగ్ గార్బేజ్, డీజిల్టింగ్ చేసి వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షం పడిన వెంటనే సిబ్బంది అప్రమత్తమై వర్షపు నీరు నిలువకుండా చూడా లని, అధికారులు, జోనల్ కమిషనర్లు వారి వారి ప్రాంతాల్లో దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. బుడమేరు వరదల్లో, దసరా ఉత్సవాల్లో సిబ్బంది పనితీరును ప్రసంశించారు. అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొక్వల్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం పాల్గొన్నారు.

ఉచిత వృత్తి విద్యా శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో, బ్యాంకర్ల గ్రామీణ ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ బర్డ్ సహకారంతో, వరద ముంపు ప్రాంత యువకుల ఆర్థిక అభ్యున్నతికై ఎయిర్ కండిషనర్, కూలర్స్, రిఫ్రిజిరేటర్స్ మెకానిజమ్‌పై ఉచిత వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమం 'భారత వికాస్ పరిషత్ భవనము, రాజీవ్ నగర్, విజయవాడ' నందు అతి త్వరలో ప్రారంభించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు 10వ తరగతిలో పాస్ లేదా ఫెయిల్, 19 నుండి 30 సంవత్సరాల యువకులు అర్హులనీ, శిక్షణ కాలవ్యవధి 37 రోజులనీ, శిక్షణా తరగతులు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుననీ, శిక్షణా కాలంలో ఉచిత మధ్యాహ్న భోజనం సదుపాయం కలదని, శిక్షణా కాలములో వర్కింగ్ మెటీరియల్ ఉచితంగా ఇవ్వబడుననీ చెప్పారు. ఈ ఉచిత శిక్షణలో 40 మంది యువకులకు మాత్రమే అవకాశం ఉంటుందని, ఇటీవల వచ్చిన వరద ముంపు ప్రాంతాలలో నివాసం ఉంటున్నవారికి మొదట ప్రాధాన్యత ఉంటుందన్నారు. వివరాలకు గణేష్: 99512 84459, గంగాధర్: 78934 16244, తులసీ రామ్: 9032840287 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

టీకేఎం అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్

విశాలాంధ్ర -గుంటూరు: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం), అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది. ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్‌లు ఉన్నాయి. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు, అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈ ప్రత్యేక ఆవిష్కరణలో భాగంగా, ఈనెల 31 వరకు భారతదేశంలోని డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంచబడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఎంచుకునే కస్టమర్‌ల కోసం రూ. 50,817 విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజీని టికెఎం అందిస్తోంది.

ఐడీఎఫ్ ఇండియా కన్వెన్షన్‌లో డేటా ఆధారిత పద్ధతి ఆవిష్కరణ

విశాలాంధ్ర విజయవాడ (వన్ టౌన్): ఒక ప్రైవేట్, లాభాపేక్ష లేని పరిశోధనా సంస్థ అయిన ఇండియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (ఐడీఎఫ్), అన్ని ఆన్‌లైన్ గేమింగ్ ఫార్మాట్‌లలో నైపుణ్యం యొక్క ప్రాముఖ్యాన్ని గణాంకపరంగా నిర్ణయించగల పరిమాణాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను అందించే ఆన్‌లైన్ గేమ్‌లలో నైపుణ్యం యొక్క పాత్ర నమూనాపై ఒక నివేదికను ప్రచురించింది. అనుభవం ద్వారా నైపుణ్యం ఎలా సంపాదించబడుతుందో చివరికి ఆన్‌లైన్ గేమింగ్‌లో గెలుపును నిర్ణయిస్తుందో అర్థం చేసుకోవడానికి సైద్ధాంతిక ఫ్రేమ్‌వర్క్‌ను అందించడానికి ఇది మొదటి అధ్యయనం. భారతీయ గేమింగ్ కన్వెన్షన్ 2024లో పాలసీ రూపకర్తలు, పరిశ్రమ వాటాదారులచే నివేదిక ప్రారంభించబడింది. ఈ అధ్యయనం యొక్క ఫలితాలు ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమకు సంబంధించిన విధానాలు అసలైన వాస్తవాలకు, ఆచరణలో ఉన్న చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించగలవు. నైపుణ్య ఆధారిత గేమ్‌లను చట్టబద్ధమైన వ్యాపార కార్యకలాపంగా గుర్తించడాన్ని బలపరుస్తాయి.

విజయవాడలో ఆర్‌యు లోన్స్

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): ప్రముఖ ఆర్థిక ఉత్పత్తుల పంపిణీ సంస్థ ఆర్ యూ లోన్స్ డిస్ట్రిబ్యూషన్ సర్వీసెస్, రాష్ట్ర రాజధాని అమరావతికి అతి సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ నగరమైన విజయవాడలో రుణ పంపిణీ వ్యాపారాన్ని విస్తరించాలని తన ప్రణాళికను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 4,000 నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆర్ యూ లోన్స్ ఇప్పటికే విజయవాడలో తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ సంస్థ గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యాపార రుణాలు, తనఖా రుణాలు, పునరుత్పాదక ఇంధన రుణాలు వ్యక్తిగత రుణాలు వంటి అనేక ఉత్పత్తులను అందజేస్తూ నగరంలో పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తోంది. 275 పబ్లిక్ సెక్టార్ బ్యాంక్లు (పీఎస్బి), ప్రైవేట్ బ్యాంక్లు ల బలమైన నెట్వర్క్ ను కలిగి ఉన్న సంస్థ, ఇప్పుడు రాష్ట్రంలో సరసమైన గృహ రుణాల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చాలని చూస్తోంది.